# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

GST No.37ACDFM5465G1Z1

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 211 | సోమవారం 28-7-2025 | పేజీలు : 12 | వెల-3






# జన్మభూమిని మరవొద్దు



విదేశాల్లో స్థిరపడి.. సంపద సృష్టిస్తున్న తెలుగు వాళ్లు జన్మభూమిని మర్చిపోకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపిచ్చారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా ఆదివారం అక్కడి వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ (ఓవిస్) డిజిటల్ క్యాంప్‌సలో జరిగిన 'తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నాన్–రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్నార్టీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగపూర్‌తో పాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, థాయ్‌లాండ్‌లలోని ప్రవాసాంధ్రులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో మారుతున్న పరిణామాలను తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారని తెలిపారు. ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు వారి జీవితాలను మార్చాయని.. దాని ఫలితమే నేడు 120కిపైగా దేశాల్లో తెలుగు ప్రజలు ఉన్నారని చెప్పారు. చాలా దేశాల్లో స్థానికుల కంటే ఎక్కువగా తెలుగువారు సంపాదిస్తున్నారని అన్నారు. అమెరికాలో ఉండే స్థానికుల కంటే మనవాళ్ల తలసరి ఆదాయం రెట్టింపు ఉందని చెప్పారు. సత్య నాదెళ్లలాంటి వాళ్లు మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ కంపెనీలకు సీఈవోలుగా ఉన్నారని గుర్తుచేశారు.

తెలుగుజాతి ఎక్కడైనా వెలుగుజాతే: చంద్రబాబు

కర్మభూమిలో ఎదగండి..జన్మభూమి కోసమూ నిలవండి!

సింగపూర్ గడ్డపై ప్రవాసులకు సీఎం పిలుపు

5 రోజుల పర్యటన కోసం సింగపూర్ చేరిక

సంప్రదాయబద్ధంగా తెలుగువారి స్వాగతం

ఆయనకు, లోకేశ్‌కు మహిళల హారతులు

నీతి, నిజాయితీలతో ఎదిగిన దేశం సింగపూర్

అందుకే అమరావతిలో భాగస్వామిని చేశా

గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దడం నా బాధ్యత

ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వానికీ చెబుతాను

పీ4కు సహకరించండి.. పెట్టుబడులతో రండి

'ప్రవాస' పరిశ్రమలకు ప్రోత్సాహం

'గ్లోబల్ ఎక్స్‌పోర్ట్-ఇంపోర్ట్ సెల్'

ఏర్పాటుకు యోచన: ముఖ్యమంత్రి

మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్,థాయ్ నుంచీ

సమావేశానికి వచ్చిన ప్రవాసులు

2లో



# పెట్టుబడులతో వస్తాం

రాష్ట్రంలో గృహనిర్మాణంపై సుర్బానా జురాంగ్ ఆసక్తి

సీఎం చంద్రబాబుతో సంస్థ సీఈవో చెర్ ఎక్లో భేటీ

సింగపూర్ మోడల్ హౌసింగ్ విధానంపై చర్చ

అమరావతి మాస్టర్‌ప్లాన్ మెరుగుదలపైనా

ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఎవర్సెండాయ్

ప్రతిపాదన.. విశాఖ లేదా కృష్ణపట్నంలో ఏర్పాటు!




# ఎన్నారైలే బ్రాండ్ అంబాసిడర్లు

2లో

రాష్ట్రాభివృద్ధిలో మీరంతా భాగస్వాములు కావాలి

ఏపీలో సింగపూర్ ఎఫ్‌డీఐలకు సహకరించండి

తెలుగు డయాస్పోరా సమావేశంలో లోకేశ్

'ఐదేళ్ల వైసీపీ పాలనలో ఏపీ ఎంతలా నాశనమైందో మీకు తెలుసు. రాష్ట్ర పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడుతుందో మీరంతా చూస్తున్నారు. చంద్రబాబు పట్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న నమ్మకమే మన పెట్టుబడి. మన రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ప్రచారంగా చేసి పెట్టుబడులు రాబడదాం' అని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. సింగపూర్ ఓవిస్ ఆడిటోరియంలో ఏపీఎన్‌టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'ఎన్నారైలే మా బ్రాండ్ అంబాసిడర్లు, రాష్ట్రాభివృద్ధిలో ఎన్ఆర్ఐలంతా భాగస్వాములు కావాలి.




మున్సిపాలిటీల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు శుభవార్త

ఇంటి నిర్మాణానికి తగ్గిన ఆర్థిక భారం

ఆన్‌లైన్‌లోనే చెల్లింపులు

త్వరలో అమలు చేయనున్న రాష్ట్ర ప్రభుత్వం

2లో

సొంత ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల. దీన్ని నెరవేర్చుకునేందుకు అష్ట కష్టాలు పడుతుంటారు. పేద, మధ్య తరగతి ప్రజలు సొంతింటి కలను సాకారం చేసేందుకు పడే బాధలు వర్ణణాతీతం. అలాంటి వారికి కూటమి ప్రభుత్వం ఓ శుభావార్త వినిపించనుంది. గతంలో ఇల్లు నిర్మించుకోవాలంటే.. వేలకు వేలు చెల్లిస్తే తప్ప.. అనుమతులు వచ్చేవి కాదు. పైగా అడిగినంత ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేది. ఈనేపథ్యంలో ఇలాంటి వాటికి చెక్

# సీట్లు ఫుల్.. అడ్మిషన్లు డల్



పాలిటెక్నిక్, ఇంజనీరింగ్‌లో భారీగా మిగిలిపోతున్న సీట్లు

డిప్లొమాలో మిగిలింది 34 వేలు..

ఇంజనీరింగ్‌లో భర్తీకానివి 34 వేలు.. డిగ్రీలో భర్తీ 35 శాతంలోపే

అయినా సీట్లు పెంచుకుంటున్న కాలేజీలు అదనంగా అందుబాటులో మేనేజ్‌మెంట్ కోటా

# స్టాండింగ్ కమిటీపై టీడీపీ కసరత్తు



# పెట్టుబడులతో వస్తాం

ప్రపంచవ్యాప్తంగా నిర్మాణ రంగంలో పేరెన్నికగన్న రెండు సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత తెలిపాయి. సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తన తొలి రోజు భేటీల్లో భాగంగా నిర్మాణ రంగంలో పేరొందిన సుర్బానా జురాంగ్, ఎవర్సెండాయ్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆదివారం ఉదయం సుర్బానా సంస్థ గ్లోబల్ టౌన్‌షిప్ సీఈవో చెర్ ఎక్లో ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెద్దఎత్తున గృహనిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావాలని సీఎం ఆయన్ను ఆహ్వానించారు. ఏపీలో 'హౌసింగ్ ఫర్ ఆల్' ప్రాజెక్టులో భాగం కావాలని సూచించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో సింగపూర్ మోడల్ హౌసింగ్ విధానం అమలుపై ఇరువురి నడుమ చర్చ జరిగింది. ఏపీలో.. ముఖ్యంగా అమరావతిలో ప్రభుత్వ హౌసింగ్ కార్యక్రమాలపై సుర్బానాతో భాగస్వామ్యం, సహకారంపైనా చర్చించారు. సింగపూర్‌లో 83 శాతం గృహనిర్మాణాన్ని అక్కడి ప్రభుత్వమే చేపట్టిందని చెర్ ఎక్లో చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 20 రేవులు, 15 విమానాశ్రయాలు అందుబాటులోకి వస్తున్నాయని.. ఏపీ లాజిస్టిక్ హబ్‌గా తయారవుతోందని సీఎం తెలిపారు. ఈ ప్రాంతాలను పారిశ్రామిక టౌన్‌షిప్పులుగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ఆలోచనలను సుర్బానా ముందు ఉంచారు. ఏపీలో మౌలిక వసతుల ప్రాజెక్టులపై దృష్టి సారించామని, ప్రధానంగా గృహ నిర్మాణ రంగంపై ఆసక్తిగా ఉన్నట్లు చెర్ ఎక్లో సీఎంకు తెలిపారు. తప్పకుండా పెట్టుబడులు పెడతామని హామీ ఇచ్చారు. గతంలో రాజధాని అమరావతి కోసం సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్‌ను మరింత మెరుగుపరిచే అంశంపైనా ఎక్లోతో సీఎం ఆయనతో చర్చించారు. అమరావతిని భవిష్యత్ నగరంగా మార్చే క్రమంలో ప్రోగ్రాం మేనేజ్‌మెం ట్ కన్సల్టెన్సీగా సుర్బానా జురాంగ్ పనిచేయనుంది. మలేషియాకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఎవర్సెండాయ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ తన్‌శ్రీ డాటో నాథన్ కూడా సీఎంను కలిశారు. రాష్ట్రంలో అత్యాధునిక ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీతోపాటు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుపై చర్చ జరిగింది. ఏపీలో ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని, విశాఖపట్నం లేదా కృష్ణపట్నంలో నెలకొల్పే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు నాథన్ తెలిపారు. సుమారు 2 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఫ్యాబ్రికేషన్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కొత్త ఫ్యాక్టరీని వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతంలో ఏర్పాటు చేసి దేశమంతటా ఫ్యాబ్రికేషన్ ఉపకరణాలను రవాణా చేయాలన్న ఆలోచనతో ఉన్నట్లు వివరించారు. ప్రతిపాదిత ఫ్యాక్టరీ ద్వారా పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. అటు రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లోనూ భాగస్వామ్యం అవుతామని చెప్పారు. రాష్ట్రంలోని ఐఐటీ–తిరుపతి, ఐఐఐటీ–శ్రీసిటీ వంటి సంస్థలతో కలిసి స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ ట్రైనింగ్ సెంటర్ స్థాపనకూ ఆసక్తి వ్యక్తం చేశారు.

# ఎన్ఆర్ఐలే బ్రాండ్ అంబాసిడర్లు

2024–25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశం మొత్తం 81.04 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులు వస్తే, అందులో సింగపూర్ నుంచే దాదాపు 14.94 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఇది మొత్తం ఎఫ్‌డీఐలలో 19శాతం. ఈ పెట్టుబడుల్లో అధిక శాతం ఏపీకి వస్తే మన రాష్ట్రం మరో సింగపూర్ అవుతుంది. ఇక్కడ ఉద్యోగులుగా ఉన్న మీలో చాలామంది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి యజమానులుగా మారడానికి అనేక అవకాశాలు ఉన్నాయి' అని లోకేశ్ అన్నారు. 'సింగపూర్‌లో తెలుగువారి ఉత్సాహం సూపర్. ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయిన దగ్గరనుంచి తెలుగు ప్రవాసుల సమావేశం వరకు ఎక్కడ చూసినా తెలుగువారే. నేను సింగపూర్‌లో ఉన్నానా? సింహాచలంలో ఉన్నానా? అని సందేహం వచ్చింది. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా తెలుగువారి ఆధిపత్యమే కనిపిస్తుంది. సింగపూర్‌ను శాసించేది కూడా తెలుగువారే. అందరూ మిమ్మల్ని ఎన్నారైలు అంటారు. కానీ నా మనస్సులో ఎప్పుడూ మీరు ఎంఆర్ఐలే. అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్ (అత్యంత విశ్వసనీయ భారతీయులు). సింగపూర్‌లో ఉన్నా, మలేసియాలో ఉన్నా.. మీ మనసంతా ఎప్పుడూ మన రాష్ట్రం పైనే ఉంటుంది. రాష్ట్రంపై మీకు ఎంత ప్రేమ ఉందో గత ఎన్నికల్లో చూశాను. రాష్ట్రంలో సైకో పాలన పోవాలని ప్రపంచంలో ఉన్న తెలుగువారంతా ఏకమయ్యారు. ఆయనను జైల్లో పెట్టిన 53 రోజులు వివిధ దేశాల్లో ఉన్న తెలుగువారు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవటానికి మీరంతా సెలువులు పెట్టి మరీ రాష్ట్రానికి వచ్చి పనిచేశారు. కూటమి ప్రభుత్వం 44 శాతం ఓట్లతో 164 సీట్లు గెలవటంలో కీలక పాత్ర పోషించారు.

**మన బ్రాండ్ సీబీఎన్** ప్రతి దేశానికి, ప్రతి వస్తువుకు ఒక బ్రాండ్ ఉంటుంది. సింగపూర్ అంటే అభివృద్ధి. ఏపీలో అభివృద్ధి అంటే సీబీఎన్. ఇది మన బ్రాండ్. సీబీఎన్ బ్రాండ్‌తో ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా పెట్టుబడులు వస్తాయి. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ కోసం మేం ఇక్కడకు వచ్చాం. రాష్ట్రానికి పెట్టుబడులను సాధించే మా ప్రయత్నాలకు మీ సహకారం అవసరం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు రోల్ మోడల్ సింగపూర్‌ని ఆదర్శంగా తీసుకుని నూతన పారిశ్రామిక విధానాలు అమలు చేస్తున్నాం. మానవ వనరులు, మౌలిక సదుపాయాలు ఉన్న మన రాష్ట్రానికి పెట్టుబడుల ప్రతిపాదనతో రండి. అనుమతులు తీసుకునివెళ్లండి. యువతకు ఉద్యోగాలు కల్పించండి. 20 లక్షల ఉద్యోగాల కల్పన.. ఇదే మన నినాదం... ఇదే మన విధానం. జీరో పావర్టీ లక్ష్యంగా చంద్రబాబు తలపెట్టిన పీ4కి ఎన్నారైల సహకారం కోరుతున్నాం. పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవాలన్నదే చంద్రబాబు కోరిక. ఆరోగ్యవంతమైన సంపన్నవంతమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్ కోసం మనమంతా కలిసి పనిచేద్దాం. పీ4లో మార్గదర్శిగా చేరండి... పేద కుటుంబాలకు ఆసరాగా నిలవండి.

# జన్మభూమిని మరవొద్దు

తాను ముఖ్యమంత్రిని కాకముందు ఉమ్మడి ఏపీలో ఇంజనీరింగ్ కాలేజీలు సింగిల్ డిజిట్‌లో ఉండేవని.. మూడేళ్లలో 300 ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటుచేశామని తెలిపారు. దీనిపై చాలా మంది విమర్శించారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పలు బహుళ జాతి సంస్థల సీఈవోలుగా పనిచేస్తున్న ప్రవాస తెలుగు ప్రముఖుల నైపుణ్యాన్ని వినియోగించుకునేందుకు 'సీఎక్స్‌వో(చీఫ్ ఎక్స్‌పీరియన్స్ ఆఫీసర్) క్లబ్'ను ఆయన ప్రారంభించారు. సభలో ఇంకా ఏమన్నారంటే..

**పుట్టినగడ్డను మరవొద్దు..** 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, దశ, దిశ రూపకల్పన చేసిన వ్యక్తి ఆయన. అదే సమయంలో ఇంటర్నెట్ విప్లవం మొదలైంది. ఈ పరిణామాలను గుర్తించి భవిష్యత్ అంతా ఐటీ, నాలెడ్జ్ ఎకానమీకి ఉంటుందని నమ్మాను. నాలెడ్జ్ ఎకానమీలో తెలుగుజాతి అగ్రగామిగా ఉండాలంటే ఐటీని ప్రమోట్ చేయాలని ఆలోచించాను. సింగపూర్‌లో వేల మంది తెలుగు ప్రజలు ఉన్నారంటే ఆనాటి టీడీపీ ప్రభుత్వం ఆలోచనలే కారణం. ఒకప్పుడు మహిళలకు విద్య, ఉద్యోగాలు ఎందుకనేవారు. నేను సీఎం అయిన తర్వాత విద్య, ఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్ అమలు చేశాను. విదేశాల్లో స్థిరపడిన తెలుగువారు.. పుట్టిన గడ్డను మరువొద్దు. జన్మభూమిలో ఉన్న పేదలకు చేయూతనివ్వాలి. ఏపీ ప్రజలు కట్టిన పన్నులతో మీరు ఈ స్థాయికి ఎదిగారు. అవకాశాలు పొందారు. కాబట్టి జన్మభూమి అభివృద్ధికి కృషి చేయడం.. పెట్టుబడులు పెట్టడం అనేది బాధ్యతగా తీసుకోవాలి.

**క్రమశిక్షణ కలిగిన దేశం..** ఒక మత్స్యకార గ్రామమైన సింగపూర్ నేడు ప్రపంచంలోనే గొప్ప దేశంగా ఎదిగింది. అందుకే ఈ దేశమంటే నాకు గౌరవం. నీతి నిజాయితీతో ఒక వ్యక్తి వేసిన పునాదితో గౌరవప్రదమైన దేశంగా ఎదిగింది. ఇక్కడ అవినీతి చాలా తక్కువ. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు ఏపీ ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఆయన్ను తీసుకుని సింగపూర్ వచ్చాను. ఆయన సిగరెట్లు బాగా తాగేవారు. కానీ ఇక్కడ సిగరెట్లు తాగలేదు. ఎందుకని అడిగితే.. పొరపాటున సిగరెట్ తాగితే 500 డాలర్లు జరిమానా వేస్తారని చెప్పారు. అంతటి క్రమశిక్షణ ఉన్న దేశం సింగపూర్. ఈ దేశం చాలా కాలం క్రితమే చెత్తను ఎనర్జీగా మార్చే విధానం తీసుకొచ్చింది. ఇక్కడ రాత్రి అంతా రోడ్లను శుభ్రం చేస్తారు. తెల్లారితే రోడ్డుపై ఒక్క కాగితం ముక్క కూడా కనిపించదు. ఈ పరిస్థితిని చూసి ఉమ్మడి ఏపీలో హైదరాబాద్‌లో అమలు చేశాను. ఇప్పుడు ఏపీలో చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటు చేశాం. సింగపూర్‌పై ఉన్న ఆ గౌరవంతోనే అమరావతిని సింగపూర్ మాదిరి చేస్తానని 2014 ఎన్నికలకు ముందు చెప్పా. చాలా మంది రాజకీయ నేతలు ఇక్కడకు వచ్చి ఎంజాయ్ చేసి వెళ్లారు. చంద్రబాబు మాత్రం ఇక్కడకు వచ్చి మనం చేసిన మంచి పనులను తెలుసుకుని వాళ్ల రాష్ట్రంలో అమలు చేస్తున్నారని సింగపూర్ దేశ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ నా గురించి చెప్పారు. అలాంటి సింగపూర్‌లో 40 వేల మంది తెలుగువారు ఉన్నారంటే గర్వంగా ఉంది. అమరావతి మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్ ప్రభుత్వం ఉచితంగా తయారుచేసి ఇచ్చింది. సీడ్ క్యాపిటల్‌లో సింగపూర్‌ను భాగస్వామిని చేస్తే ప్రపంచంలోని మంచి కంపెనీలను తీసుకొస్తారని భావించా. 2019 తర్వాత సింగపూర్ ప్రభుత్వాన్ని తప్పుబట్టే పరిస్థితి తెచ్చారు. పెట్టుబడులైతే తీసుకురాగలను కానీ ప్రభుత్వ బ్రాండ్ పోతే ఏపీ నష్టపోతుందని సింగపూర్ ప్రభుత్వానికి చెప్పా. గతంలో జరిగిన తప్పులు సరిదిద్దాలని ఇక్కడ పర్యటనకు వచ్చా. సింగపూర్ వాళ్లు తిరిగి రాష్ట్రానికి రాకపోవచ్చు. కానీ నాపై నైతిక బాధ్యత ఉంది. మీకు జరిగిన ఇబ్బందికి బాధపడుతున్నాను. దానిని సరిదిద్దడానికే వచ్చానని వారికి చెప్పాల్సిన బాధ్యత నాపై ఉంది.

**ఏపీలో అపార అవకాశాలు..** గతంలో పోల్చుకుంటే ఇప్పుడు సాంకేతికంగా చాలా అంశాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ప్రకటించాం. పోర్టులు ఎక్కువగా నిర్మించుకోవచ్చు. పోర్టు ఆధారిత పరిశ్రమలు పెద్ద ఎత్తున నెలకొల్పవచ్చు. దేశానికే లాజిస్టిక్స్ హబ్‌గా ఏపీ ఉంటుంది. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్, టాటా సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం. చాలా మంది తెలుగు వాళ్లు విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. ఇలాంటి వారు తమ అనుభవాన్ని ఏపీకి అందించవచ్చు. పెట్టుబడులు పెట్టేలా.. సర్వీస్ ప్రొవైడర్లుగా ఉండొచ్చు. మీరు ఏం చేయాలనుకున్నా.. పూర్తిగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. ఆంధ్రలో పరిశ్రమలు స్థాపించేందుకు వీలుగా 'గ్లోబల్ ఎక్స్‌పోర్ట్–ఇంపోర్ట్ సెల్' ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం. వివిధ దేశాల్లోని పారిశ్రామికవేత్తలతో తెలుగు పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేసేందుకు ప్రయత్నిస్తాం. వారితో ఎంవోయూలు కుదుర్చుకునేలా చొరవ తీసుకుంటాం. విదేశాల్లో స్థిరపడిన తెలుగువాళ్లు పీ–4లో భాగస్వాములైతే అంతకు మించిన ఆనందం మరొకటి ఉండదు. ప్రవాసాంధ్రులు ఏటా రాష్ట్రానికి రూ.30 వేల కోట్ల వరకు పంపుతున్నారు. రాబోయే రోజుల్లో ఈ మొత్తం మరింత పెరుగుతుందని ఆశిస్తున్నాను.

**వారి మేలు మరువను..**

విదేశాల్లో ఉన్న తెలుగువారు 2024 ఎన్నికల్లో మా కోసం పనిచేశారు. చేయని తప్పునకు 53 రోజులు జైల్లో ఉన్నాను. దేశవిదేశాల్లో స్థిరపడిన తెలుగువారు నా కోసం పనులు వదిలిపెట్టి ఆందోళనలు చేశారు. నా గురించి వాళ్లు పడిన ఆందోళన, తపన ఎన్నటికీ మరచిపోలేను. ఎన్నికల్లో స్వచ్ఛందంగా వచ్చి పార్టీ కోసం పనిచేశారు. వారి రుణం తీర్చుకోలేను. దేశానికి సరైన నాయకుడిగా ప్రధాని మోదీ నాయకత్వం వహిస్తున్నారు. రైట్ టైం.. రైట్ ప్లేస్.. రైట్ లీడర్ మోదీ. ఆయన మనకు పెద్ద వరం. అమెరికాకు చెందిన ఓ సంస్థ చేసిన సర్వేలో ఆయన ప్రపంచంలోనే పాపులర్ లీడర్‌గా నంబర్ 1 స్థానంలో నిలిచారు. ప్రధానికి 75 శాతం అప్రూవల్ రేటింగ్ ఉంది. దేశానికి గుర్తింపు, సుస్థిరత ఆయన వల్లే వచ్చింది. ఇలాంటి సమయంలో ఆకాశమే హద్దుగా దూసుకెళ్లాలి.

# అతిథి అధ్యాపకుల ఇంటర్వ్యూలపై సస్పెన్స్.!

**దరఖాస్తు చేసుకున్న వారికి**

**కాల్ లెటర్స్ పంపించిన**

**అధికారులు**

**ప్రిన్సిపాళ్లు, హెచ్‌వోడీలకు**

**అందని సమాచారం**

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకుల ఎంపికకు నిర్వహించే ఇంట ర్వ్యూలపై సస్పెన్స్ కొనసాగుతోంది. దీనిపై ప్రస్తుతం వర్సిటీలో జోరుగా చర్చ సాగుతోంది. అతిథి అధ్యాపకులుగా పనిచేసే వారిని ఎంపిక చేసేం దుకు వచ్చే నెల ఒకటి నుంచి నాలుగో తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కాల్ లెట ర్స్ పంపించారు. గతంలో ఆరుగురి సభ్యులతో కూడిన కమి టీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో కాలేజీ ప్రిన్సిపాల్, విభాగాధిపతి, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్, సబ్జెక్ట్‌కు చెందిన నిపుణుడు, ఇద్దరు ఈసీ మెంబర్స్‌తో కూడిన కమిటీ ఆధర్వ్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించా రు. ఇప్పుడు అదే విధానాన్ని అనుసరిస్తారా.? లేదా అనేదానిపై సందిగ్ధత నెలకొంది. ఇప్పటి వరకు కాలేజీ ప్రిన్సిపాల్స్, హెచ్‌వోడీలకు ఉన్న తాధికారుల నుంచి సమాచారం అందలేదు. దీంతో ఇంటర్వ్యూల నిర్వహణ తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో మాదిరిగా నిర్వహించే ఉద్దేశం ఉంటే ఉన్న తాధికారులు బోర్డు సభ్యులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదన్న ప్రశ్నలు ఉత్ప న్నమవుతున్నాయి. సమయం ఉన్నందున ఒకటి, రెండు రోజుల్లో కమిటీ సభ్యులకు సమాచారం ఇస్తారని పలువురు పేర్కొంటున్నారు.




# రూపాయికే అనుమతులు

పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో తాజాగా పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తూ ఒక్క రూపాయి చెల్లిస్తే.. ఏ మాత్రం ఆలస్యం కాకుండా వెంటనే ఆన్‌లైన్‌లో అనుమతులు పొందొచ్చు. ఈ విధానంతో ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లైంది. జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఇళ్లను నిర్మించుకునే పేద, మధ్యతరగతి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందించింది. 50 చదరపు మీటర్ల వీస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవడానికి ఒక్క రూ పాయి చెల్లిస్తే చాలు.. (అది కూడా ఆన్‌లైన్‌లో) వెంటనే తమ ఇంటి అప్రూవల్ మంజూరు అవుతుంది. సదరు యజమానికి కూడా ఎలాంటి అవస్థలు లేకుండా నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకునేలా ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంది. ఏది ఏమైనా తాజా నిర్ణయంతో పట్టణాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం తగ్గి ఇంటి కల నిజమయ్యే అవకాశముంది.

**దరఖాస్తు ఇలా..** 50 చదరపు మీటర్లు విస్తీర్ణంలో ఇల్లు నిర్మించునే వారు ఎవరైనా జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల పరిధిలో అనుమతి పొందిన ఎల్‌టీపీలను సంప్రదిం చాలి. ఆ తర్వాత ఖాళీ స్థలం ఫొటో తగిన డాక్యుమెం ట్లు, లింక్ డాక్యుమెంట్స్, తదితర వివరాలు.. ఇల్లు నిర్మిం చుకునే ప్లాన్‌తో సహా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆతర్వాత చలానా చెల్లించాల్సి వస్తుంది. వెంటనే ఒక్క రూపాయి ఆన్‌లైన్‌లోనే చెల్లిస్తే అనుమతులు వచ్చినట్లే. తాజా నిబంధనలతో గతంలో మాదిరిగా ఆయా మున్సిపల్ కార్యాలయాలు, కౌన్సిలర్లు, టౌన్ ప్లానింగ్ అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే ఆన్‌లైన్‌లో అప్రూవల్ పొందే అవకాశం లభించినట్లైంది.

**ఆర్థికంగా ఊరట..** జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల్లో సుమారు 30శాతం వరకు 50 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన వారు ఉన్నట్లు ఆ వర్గాల నుంచి తెలుస్తోంది. ఆయా మున్సిపాలిటీల్లో ఉండే పేద, మధ్య తరగతి వారీగా తెలుస్తోంది. ప్రభుత్వం ఒక్క రూపాయికి ఇంటి అప్రూవల్ సదుపాయం కల్పించడంతో వీరందరికి ఆర్థికంగా ఊరట కల్పించి నట్లైంది. ఇదే క్రమంలో కార్యాలయాలు, అధికారులు చుట్టూ తిరిగి ఆలసిపోకుండా.. వారికి ఇచ్చే కమీషన్ల అదనపు భారంగా లేకుండా సులభతరం కానుంది. చాలా మంది ఈ విధానంతో ముందుకువచ్చి ఇల్లు నిర్మించుకునే అవకాశం లేకపోలేదు.

**50 చదరపు మీటర్ల విస్తీర్ణంలో...** గతంలో ఇదే 50 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించాలంటే.. డెవపల్‌మెంట్, ఇతర చార్జీలతో కలిసి మొత్తంగా ఆ ప్రాంతంలో ఉండే స్థలం విలువలో 20శాతం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉండేది. ఈప్రకారం సుమారు రూ.30నుంచి రూ.40వేల వరకు ఇంటి అప్రూవల్ రూపంలో ప్రతి ఒక్కరు చెల్లించాల్సి వచ్చేది. పైగా కమీషన్లు కూడా ఇవ్వాల్సి ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం రూ.1కే ఇంటి అప్రూవల్ చేసేందుకు శ్రీకారం చుట్టనుంది.

**అనుమతి రాగానే ప్రజలకు..** ఒక్క రూపాయి చెల్లిస్తే ఆలస్యం కాకుండా ఆన్‌లైన్‌లో అనుమతులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈవిధానం అమల్లోకి రాగానే అధికారుల వద్దకు రావాల్సిన అవసరం లేదు. ఈవిధానం అమలుకు సంబంధించి సమగ్ర వివరాలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. అనుమతి రాగానే ప్రజలకు కూడా అవగాహన కల్పిస్తాం. పట్టణ పేద, మధ్య తరగతి ప్రజలకు ఈ విధానం శుభపరిణామం.

# సీట్లు ఫుల్.. అడ్మిషన్లు డల్

రాష్ట్రంలో విద్యారంగం తీరు మారుతోంది. ఓ వైపు ఏటా వేల సంఖ్యలో సీట్లు మిగిలిపోతున్నా కొత్త కాలేజీలు పుట్టుకొస్తున్నాయి. ఉన్న కాలేజీలు సీట్లు పెంచుకుంటున్నాయి. ఫలితంగా సీట్లున్నా.. విద్యార్థులు లేక కాలేజీలు వెలవెలబోతున్నాయి. ఇప్పటికే డిగ్రీ కాలేజీల పరిస్థితి దయనీయంగా మారింది. ఇప్పుడు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలు కూడా అదే దారి పడుతున్నాయి. రాష్ట్రంలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కాలేజీలు ఒకప్పుడు కళకళలాడుతుండేవి. కానీ, రానురాను మారుతున్న విద్యావ్యవస్థ, విద్యార్థులు, తల్లిదండ్రుల అభిరుచుల కారణంగా పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివేవారి సంఖ్య తగ్గుముఖం పడుతోంది. దీంతో ఆయా కాలేజీల్లో సీట్లు మిగిలిపోతున్నాయి. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇంజనీరింగ్ తొలివిడత కౌన్సెలింగ్‌లో దాదాపు 34 వేల సీట్లు మిగలగా, తాజాగా పూర్తయిన పాలిటెక్నిక్ కౌన్సెలింగ్‌లోనూ 34 వేల సీట్లు భర్తీకాకుండా పోయాయి. ఇంజనీరింగ్‌లో మరో విడత కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉంది. కానీ, పాలిటెక్నిక్ తుదివిడత కౌన్సెలింగ్ పూర్తయినా మరో 34 వేల సీట్లు మిగిలిపోవడం గమనార్హం.

**ఇంజనీరింగ్‌లో 33,721 మిగులు** ఇంజనీరింగ్ అడ్మిషన్ల తొలి విడత కౌన్సెలింగ్ ఇటీవల పూర్తయింది. కన్వీనర్ కోటాలో 1,52,246 సీట్లు ఉంటే వాటిలో 1,18,525 భర్తీ అయ్యాయి. 33,721 సీట్లు మిగిలిపోయాయి. యూనివర్సిటీ కాలేజీల్లో 848, ప్రైవేటు యూనివర్సిటీల్లో 1,111 సీట్లు మిగిలాయి. ప్రైవేటు కాలేజీల్లో ఏకంగా 31,762 సీట్లు భర్తీ కాలేదు. ఈ సంవత్సరం రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీలకు ఏఐసీటీఈ 2 లక్షలకు పైగా సీట్లు మంజూరు చేసింది. వీటిలో మేనేజ్‌మెంట్ కోటాలో దాదాపు 50 వేల సీట్లు ఉన్నాయి. కన్వీనర్ కోటాలో అన్ని విడతల్లోనూ సీట్లు భర్తీ ప్రక్రియ పూర్తయిన తర్వాత మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే అందులోనూ కంప్యూటర్ సైన్స్ సీట్లు మినహా ఇతర కోర్ గ్రూపుల్లో సీట్లు అలాగే ఉండిపోతున్నాయి. అయితే ఎక్కువ కాలేజీల్లో అసలు మేనేజ్‌మెంట్ కోటా అవసరమే ఉండడం లేదు. మారుమూల ప్రాంతాల్లో, పెద్దగా పేరు లేని కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్లు భర్తీ కావడమే గగనమైంది. దీంతో కన్వీనర్ కోటా అయినా పూర్తిగా భర్తీ చేసుకోవాలని ఆయా కాలేజీలు నానా పాట్లు పడుతున్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలు పెరుగుతున్నాయి. అనేక మంది విద్యార్థులు తొలుత ప్రైవేటు యూనివర్సిటీల్లో ప్రయత్నించి అక్కడ సీటు రాకపోతే ప్రైవేటు కాలేజీల్లో చేరుతున్నారు. టాప్ ర్యాంకర్లు ఎవరూ ప్రైవేటు కాలేజీల్లో చేరట్లేదు. రాష్ట్రంలో కొత్తగా కొన్ని కాలేజీలు డీమ్డ్ యూనివర్సిటీలుగా మారడంతో ప్రైవేటు కాలేజీల్లో అడ్మిషన్లను ప్రభావితం చేస్తోందని తెలుస్తోంది.

# స్టాండింగ్ కమిటీపై టీడీపీ కసరత్తు

**భారీగా ఆశావహులు**

**కార్పొరేటర్లతో సమావేశమైన మేయర్ పీలా శ్రీనివాసరావు**

**కొలిక్కిరాకపోవడంతో ఎంపిక బాధ్యత ఎమ్మెల్యేలకే**

**వదిలేయాలని నిర్ణయం**

**రేపటితో ముగియనున్న నామినేషన్ దాఖలు గడువు**

**పోటీలో అభ్యర్థులు ఎవరనేదానిపై ఇప్పటికీ రాని స్పష్టత**

**అవకాశం కోసం ఎమ్మెల్యేలపై కార్పొరేటర్ల ఒత్తిడి**

జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికపై టీడీపీలో భారీ కసరత్తు జరుగుతోంది. స్టాండింగ్ కమిటీకి వచ్చేనెల ఆరున ఎన్నిక జరగనుండగా, మంగళవారంతో నామినేషన్ల దాఖలుకు గడువు ముగియనున్నది. వైసీపీ అభ్యర్థులు ఇప్పటికే నామినేషన్లు దాఖలుచేయగా, కూటమి నుంచి ఒక్కరు కూడా నామినేషన్ వేయలేదు. నామినేషన్ల దాఖలుకు ఒక్కరోజు మాత్రమే గడువున్నప్పటికీ అభ్యర్థులెవరనేదానిపై కూటమి పార్టీలు స్పష్టతకు రాలేకపోతున్నాయి. టీడీపీ నుంచి భారీగా ఆశావహులు ఉండడం, ఎవరూ వెనక్కి తగ్గేదిలేదని భీష్మించుకుని కూర్చోవడంతో అభ్యర్థుల ఎంపిక ఆపార్టీ నేతలకు పరీక్షగా మారింది. జీవీఎంసీ ప్రస్తుత స్టాండింగ్ కమిటీ పదవీకాలం వచ్చేనెల ఆరుతో ముగుస్తుంది. ఆలోగా కొత్త స్టాండింగ్ కమిటీ ఎన్నిక తప్పనిసరిగా పూర్తికావాలి. ఈనేపథ్యంలో జీవీఎంసీ అధికారులు ఈనెల 21న నోటిఫికేషన్ జారీచేశారు. వచ్చేనెల ఆరున ఎన్నిక జరపాలని నిర్ణయించారు. నామినేషన్ల దాఖలుకు ఈనెల 29 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఇచ్చారు. కాగా వైసీపీ నుంచి పది మంది కార్పొరేటర్లు ఈనెల 26న నామినేషన్లు దాఖలు చేశారు. అయితే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడడంతో మూడుపార్టీలు కలిసి స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పోటీచేయనున్నాయి. స్టాండింగ్ కమిటీలో పది మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉండడంతో బీజేపీకి ఒకటి, జనసేనకు రెండు స్థానాలను కేటాయించక తప్పని పరిస్థితి నెలకొంది. మిగిలిన ఏడు సీట్లను టీడీపీ తమ కార్పొరేటర్లకు కేటాయించాల్సి ఉంటుంది.

**జీవీఎంసీలో బలాబలాలు** జీవీఎంసీలో టీడీపీకి 44 మంది కార్పొరేటర్లు, జనసేనకు 14 మంది, బీజేపీకి ఇద్దరు కార్పొరేటర్లున్నారు. వీరుకాకుండా అనకాపల్లి జోన్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమార్తె ఆరోవార్డు కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక గతంలో జరిగిన మేయర్, డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మానం, కొత్త మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక సమయాల్లో టీడీపీకి మద్దతుగా నిలిచారు. దీంతో వారిని కూడా కలుపుకుంటే మొత్తంగా కూటమికి 63 మంది కార్పొరేటర్ల బలం ఉంది. వైసీపీకి 34 మంది కార్పొరేటర్లున్నారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికలో గెలుపొందాలంటే వైసీపీకి పడే ఓట్ల కంటే కనీసం ఒక్కటైనా ఎక్కువ రావాలి. అంటే వైసీపీ కార్పొరేటర్లు అందరూ ఆపార్టీ అభ్యర్థులకే ఓటు వేస్తే, ఒక్కొక్కరికి 35 లేదా అంతకంటే ఎక్కువ ఓట్లు అవసరం. కూటమికి అంతకంటే 30 ఓట్లు ఎక్కువగా వస్తాయి కాబట్టి కూటమి నుంచి పోటీకి దిగిన అభ్యర్థుల గెలుపు లాంఛనమే.

# విజయవంతమైన ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక సదస్సు



**ప్రారంభించిన ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్**

**వైద్యార్హతలు లేని వారు వైద్యం చేస్తే కఠిన చర్యలు: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు.**

**సామాజిక సేవలలో ఐఎంఏ మందు ఉంటుంది: డాక్టర్ నందకిషోర్ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు**

**ఆధునిక వైద్య పరిణామాలపై వైద్యులకు అవగాహన కోసమే వైద్య సదస్సుల నిర్వహణ: డాక్టర్ రవి కృష్ణ, సదస్సు నిర్వాహక చైర్మన్**

**నంద్యాల ప్రతినిధి :: జులై 27 (పల్లె వెలుగు)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ నిర్వహణలో ఆదివారం స్థానిక సౌజన్య కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఒకరోజు ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక సదస్సు విజయవంతమైంది. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ జి.నందకిషోర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు విశిష్ట అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రతి వలన చేసి సదస్సు ప్రారంభించారు.తొలుత భారత వైద్య పితామహుడు డాక్టర్ బి. సి. రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్యులు వైద్య రంగంలో వస్తున్న నూతన పరిణామాలపై నిత్యం అవగాహన పెంచుకోవడం ఉండటం చాలా అవసరమని, తద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించడానికి ఇది దోహదం చేస్తున్నారని అన్నారు. వైద్య సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు మాట్లాడుతూ ప్రతి వైద్యుడు 5 సంవత్సరాలకు ఒకసారి మెడికల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవలసిన అవసరం ఉంటుందని, దీనికోసం వైద్య సదస్సులకు హాజరైనట్టుగా సంవత్సరానికి ఆరు పాయింట్ల చొప్పున ఐదు సంవత్సరాలకు 30 పాయింట్లు తప్పనిసరిగా ఉండాలని అందుకే, ఈ నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలకి వైద్యులు హాజరు కావడం తప్పనిసరి అని అన్నారు. ఎటువంటి వైద్య అర్హతలు లేని వారు, ప్రాథమిక చికిత్సకు అనుమతి ఉన్నవారు తమ పరిధి దాటి వైద్యం చేసి రోగులకు నష్టం కలిగిస్తే కౌన్సిల్ కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. వైద్యులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం, రెన్యువల్ చేసుకోవడానికి విజయవాడ కౌన్సిల్ ఆఫీస్ కి రావాల్సిన అవసరం లేకుండా జిల్లాలలోనే తమ సిబ్బందిని తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేయిస్తున్నామని , ఇది తాను మూడు మాసాల క్రితం చైర్మన్ పదవి చేపట్టిన తర్వాత తీసుకున్న వినూత్న నిర్ణయం అని అన్నారు. రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని 100 ఐఎంఏ శాఖల ద్వారా సామాజిక సేవలను చేపట్టడం జరిగిందని ,ప్రజల ఆరోగ్య పరిరక్షణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో గతంలో ప్రాంతీయ, రాష్ట్రస్థాయి వైద్య సదస్సులు నిర్వహించామని ఇప్పుడు తిరిగి ఈ ప్రాంతీయ వైద్య సదస్సును నిర్వహించడం ద్వారా ఈ



ప్రాంతంలోని వైద్యులకు ఆధునిక వైద్య పరిణామాలపై అవగాహన పెంచడానికి దోహదం చేస్తుందన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్, జాతీయ సి.జి.పి. డీన్ డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, ఐఎంఏ వైద్య కుటుంబ సంక్షేమ పథకం చైర్మన్ డాక్టర్ కిషోర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకురాలు డాక్టర్ శ్రీదేవి, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ హేమలత, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, అధిక సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైద్య ప్రతినిధులు పాల్గొన్నార సదస్సులో వివిధ అంశాలపై ప్రసంగించిన వైద్య నిపుణులు: ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ నిపుణులు డాక్టర్ రవీంద్ర, అపోలో ఆసుపత్రి న్యూరో ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ సురేష్, హైదరాబాద్ యశోద ఆసుపత్రి హెమటాలజీ నిపుణులు డాక్టర్ అశోక్, అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ ధనుంజయ రావు,శాంతిరాం వైద్య కళాశాల మైక్రో బయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి,కర్నూలు విశ్వభారతి వైద్య కళాశాల సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ బి.జి.రాహుల్, నంద్యాల ఉదయానంద ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు డాక్టర్ రామేశ్వర్ రెడ్డి, నంద్యాల మధుమణి చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్, శాంతిరాం వైద్య కళాశాల ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ సహదేవుడు సదస్సులో వివిధ అంశాలపై ప్రసంగించారు.









# రక్తదాతకు అభినందనలు.





**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక గెలివి హాస్పిటల్ నందు శనివారం రాత్రి ఆళ్లగడ్డ తాలూకా చిన్న కంబాలూరు గ్రామస్తులు రోశమ్మ కి అత్యవసరంగా శస్త్ర చికిత్స చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోశమ్మకు అతి అరుదైన ఓ నెగటివ్ రక్తం అత్యవసరం కాక వీరు ఆయుష్ యోగా సేవా సమితి నిర్వాహకులు ఆనంద్ ఆనంద్ గురూజీ ని సంప్రదించగా వెంటనే స్పందించి విజయ బ్లడ్ బ్యాంక్ సద్దాం కి తెలపగా వారు వెంటనే హీరో షోరూం నందు ఉద్యోగం చేయుచున్న మొహిద్దిన్కు తెలుపగా వెంటనే స్పందించి విజయ బ్లడ్ బ్యాంక్ రాత్రి 9 గంటల సమయంలో వచ్చి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయుష్ యోగ సేవాసమితి నిర్వాహకులు కందే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ 15సార్లు కు పైన రక్తదానం చేసిన మొహిద్దిన్ కి విజయ బ్లడ్ బ్యాంక్ వారి సర్టిఫికెట్ అందజేస్తూ, ప్రతి ఒక్కరూ మొహద్దీన్ ను ఆదర్శంగా తీసుకొని ఆపదలో ఉన్నవారికి వెంటనే రక్తదానం చేసి ఆదుకొనవలెనని, ఎందుకంటే రక్తం అనేది ఒక చెట్టు నుంచి కానీ పుట్ట నుంచి గాని మరియు అంగట్లో దొరికే వస్తువు అంతకంటే కాదు, సాటి మనిషి రక్తదానం చేస్తేనే ఆ వ్యక్తి బ్రతకగలడని తెలిపారు. ఒకప్పుడు అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప అనేవారు, ప్రస్తుత కాలమానంలో అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని చెప్పవలసింది ఎంతైనా ఉన్నదని ఆయన అన్నారు. ఎందుకంటే తల్లి జన్మనిస్తుంది రక్తదాత పునర్జన్మను ఇస్తారు,ప్రమాదాలలో చాలామంది సరైన సమయానికి రక్తం అందక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేసి సాటి మనిషికి ప్రాణాలు కాపాడవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ బ్లడ్ బ్యాంక్ సద్దాం , ఆర్ జి యం కాలేజీలో పనిచేయుచున్న కె ఎస్ ఆర్ ఆంజనేయులు , భరత్ పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి వి. గోపాల కృష్ణ రావు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట నంద్యాల జిల్లా ప్రిన్సిపల్ సివిల్ జడ్జి తంగమణి, మహానంది తహసిల్దార్ రమాదేవి, ఆర్ఐ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి.

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షంషీర్ భాష.



**మహానంది, పల్లె వెలుగు** మాజీ రాష్ట్రపతి,భారతరత్న డాక్టర్. ఏపీజే అబ్దుల్ కలామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ షంషీర్ భాష పేర్కొన్నారు. ఆదివారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలు అదిరోహించిన వ్యక్తి అబ్దుల్ కలామ్ అని అన్నారు. భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు.అంతరిక్షా ప్రయోగాలు , అణుబాంబు టెక్నాలజీలో దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నెరవాటి బ్యాట్మెంటన్ స్టేడియంలో ఘనంగా షటిల్ టోర్నమెంట్




**నంద్యాల ప్రతినిధి. జులై 26. (పల్లె వెలుగు)** నంద్యాల పట్టణంలోని నెరవాటి బ్యాట్మెంటన్ స్టేడియంలో ఆదివారం డాక్టర్ నెరవాటి పెద్ద స్వామి నాలుగో వర్ధంతి సందర్భంగా డాక్టర్ లక్ష్మయ్య,డాక్టర్ వినోద్ కుమార్, శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో బ్యాడ్మింటన్ స్టేడియం నిర్మించడం జరిగిందని క్రీడాకారులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. డాక్టర్ అలీ భాష, దేవ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం లో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడకు మంచి ఆదరణ ఉందని అన్నారు. డాక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ షటిల్ క్రీడలతో మానసిక ఉల్లాసము ఆరోగ్యము లభిస్తుందన్నారు.శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ నెరవాటి బ్యాడ్మింటన్ అకాడమీ నందు 30 ప్లస్, 40 ప్లస్, 50 ప్లస్ డబుల్ మరియు ట్రిపుల్స్ టోర్నమెంట్ నిర్వహించామన్నారు.టోర్నమెంట్ లో విజయం సాధించిన 30 ప్లస్ లో మొదటి స్థానం శ్రీనివాస్ రెడ్డి హేమంత్, 2 స్థానం శ్రీనివాస్ గుప్త , షఫీ ,40 ప్లస్ లో మొదటి స్థానం మధు, పుల్లయ్య ,రెండో స్థానంలో శ్రీనివాస్ గుప్త , సత్య 50 ప్లస్ లో సుదర్శన్ రెడ్డి ప్రతాపరెడ్డి రెండో స్థానంలో మధుసూదన్ రెడ్డి, రాజు లు కైవసం చేసుకున్నారు. ట్రిబుల్ షటిల్ టోర్నమెంటులో మొదటి స్థానం వెంకటరామిరెడ్డి లక్ష్మీకాంతరెడ్డి రాజు, రెండో స్థానం హరి రవి సంజీవరెడ్డి మూడోస్థానం ఫిరోజ్ సత్య మహేష్ యాదవ్ కైవసం చేసుకున్నారు. అనంతరం డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ వినోద్ కుమార్ శ్రీనివాస్ గుప్త విజేతలకు బహుమతులు అందజేశారు.




# జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఐ మహాసభను విజయవంతం చేయండి.




**నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు.**

**పల్లె వెలుగు నంద్యాల.** జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు ఈనెల 30, 31వ తేదీన డోన్ పట్టణంలో జరిగే సిపిఐ నంద్యా జిల్లా మహాసభను విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి ఏ .శివయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ జిల్లా మహాసభలో నిరుద్యోగ సమస్య , రైతాంగానికి సంబంధించిన ప్రాజెక్టు మీద , వలసల నివారణ కోసం, అగ్రికల్చర్ యూనివర్సిటీ, స్థానిక యువతకు పరిశ్రమలో ఉద్యోగ కల్పన మీద, నాపరాయి పరిశ్రమ, టూరిజంట్ డెవలప్మెంట్ , రైతాంగ సమస్యలు అనేక అంశాల మీద చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేడు ఎస్సీ ఎస్టీ బీసీ అణగారిని వర్గాలకు సముచిత స్థానం లేదన్నారు. పేదలు ప్రభుత్వాలు మారినప్పటికీ పేదలగానే మిగులుతున్నారని, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి నేడు అమలు పరచడం లేదని విమర్శించారు. డోన్ పట్టణంలో జరిగే మహాసభలకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిపిఐ నాయకులు హాజరవుతున్న ఈ మహాసభకు నియోజవర్గం నుంచి కార్మికులు, కర్షకులు, విద్యార్థులు ,యువకులు మహిళలు సిపిఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవులు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 27 :** ములుగు జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (28/07/2025) న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లో భారీ వర్షాలు, వరద నిర్వహణ పై ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా, ఐ ఏ ఎస్ పర్యటన సోమవారం ములుగు జిల్లాలో ఉన్నందున, ఐ టి డి ఏ, ఏటూరు నాగారం సమావేశ మందిరంలో ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం సందర్భంగా, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

# నంద్యాల జిల్లా వ్యాప్తంగా 06 పోలీస్ స్టేషన్ ల పరిధిలలో నేడు (పి ఏ ఎస్ ఓ) కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహణ.





## 55 మోటార్ సైకిళ్లు,54 క్వార్టర్ బాటిళ్లు,04 బీరు బాటిళ్లు,30 లీటర్ల నాటు సారాయి స్వాధీనం.

## నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు శాంతిభద్రతల పరిరక్షణ నేరం నియంత్రణలో భాగంగా నేటి తెల్లవారుజామున మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని మసీదుపురం, అవుకు పోలీస్ స్టేషన్ పరిధిలోని పిక్కిలిపల్లె తండ, ఆత్మకూరు టౌన్ పరిధిలోని కృష్ణాపురం, ఆత్మకూరు రూరల్ సర్కిల్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామం, నందికొట్కూరు టౌన్ పరిధిలోని మల్యాల గ్రామం, నందికొట్కూరు రూరల్ సర్కిల్ మిడుతూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వీపనగండ్ల మొదలగు ఆరు పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు.**

1.మహానంది సబ్ ఇన్స్పెక్టర్ మసీదుపురం గ్రామం నందు సరైన ధ్రువపత్రాలు లేని 05 మోటర్ వాహనాలు స్వాధీనం.

2.అవుకు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పిక్కిలపల్లి తండా గ్రామం నందు సరైన ధ్రువపత్రాలు లేని 08 మోటార్ సైకిల్లు ,30 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

3.ఆత్మకూర్ టౌన్ సి ఐ, ఎస్ ఐ, మరియు సిబ్బంది ఆత్మకూర్ టౌన్ %డ% కృష్ణాపురం నందు సరైన రికార్డులు లేని 12 బైక్‌లు మరియు 04 బీర్లు మరియు 04 (180 ఎం ఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసారు.

4.ఆత్మకూర్ రూరల్ సిఐ మరియు ఎస్ ఐ కొత్తపల్లి మరియు సిబ్బంది గువ్వలకుంట్ల గ్రామం, కొత్తపల్లి మండలం లో సరైన రికార్డులు లేని 13 బైక్‌లను మరియు 15 (180 ఎం ఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకని కేసు నమోదు చేశారు . 5.నందికొట్కూరు యూపీఎస్ సిఐ, మరియు ఎస్ ఐ, సిబ్బంది మల్యాల గ్రామం, నందికొట్కూరు మండలంలో నుండి సరైన రికార్డులు లేని 10 మోటార్ సైకిళ్ళు మరియు 12 (180 మి.లీ) బాటిళ్ళు స్వాధీనం చేసుకని కేసు నమోదు చేశారు. 6.నందికొట్కూరు రూరల్ సిఐ, మరియు ఎస్ ఐ మిడ్తూరు వీపనగండ్ల గ్రామం, మిడ్తూరు మండలంలో సరైన రికార్డులు లేని 07 బైక్ లు మరియు గద్దల నవీన్ వద్ద నుండి 21 (180 మి.లీ) బాటిళ్ళు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు ఈ 06 ప్రదేశాలలో సరైన డాక్యుమెంటేషన్ లేని 55 మోటార్ సైకిళ్ళు, 54 (180 మి.లీ) మరియు 04 బీరు బాటిళ్ళు, 30 లీటర్ల నాటుసారయి స్వాధీనం చేసుకున్నారు. కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక జారీ చేశారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. "నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆత్మకూరు డిఎస్పి రామంజినాయక్ తెలిపారు.

## జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు ప్రత్యేక చర్యలు

### - చెడు నడత కలిగిన షీట్ హెూల్డర్స్ కు కౌన్సిలింగ్.



**పల్లె వెలుగు నంద్యాల** . జిల్లాలో నేరాల నివారణకు, చెడు నడత కలిగిన వ్యక్తుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, మరియు సమాజంలో శాంతి భద్రతలను మెరుగుపర్చడానికి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.ఈ చర్యలలో భాగంగా, జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసించే రౌడీలు, డీసీలు, కేడి, మరియు సస్పెక్ట్ షీట్ హెూల్డర్స్‌ను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో వారికి సత్ప్రవర్తన మరియు చట్టపరమైన జీవన విధానాన్ని అవలంబించాలనే సందేశం అందజేశారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.మరలా మరలా నేరాలను పునరావృతం చేసే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. చెడు నడత కలిగిన వారి యొక్క ప్రవర్తనలో మార్పు వచ్చేలా చేయడమే కాకుండా, భవిష్యత్తులో సమాజానికి మంచి సేవలను అందించాలని వారికి అవగాహన కల్పించారు."ఇప్పటి వరకు నేర చరిత్ర గల వ్యక్తులు ఇకపై సమాజంలో మంచి పౌరులుగా మారాలని, న్యాయబద్ధమైన జీవన మార్గాన్ని అవలంబించాలని కోరారు. గతంలో చేసిన తప్పులను మరచి, భవిష్యత్తులో శాంతియుతంగా జీవించాలని సూచించారు. నిరంతరం పోలీసుల నిఘా కొనసాగించబడుతుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని." హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వ్యక్తికి తమ బాధ్యతలను వివరించి, నేర నిరోధానికి అవసరమైన చర్యలను వివరిస్తూ వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.



## బేతంచర్ల మద్దిలేటి స్వామి: జ్యోతి ప్రజ్వలన గావించిన రామకృష్ణరెడ్డి విద్యా సంస్థల చైర్మన్.







### బేతంచర్ల మద్దిలేటి స్వామి: ఖేల్ ఖుద్ 2025u 2026.

**బేతంచర్ల ప్రతినిధి:: జులై 27 (పల్లె వెలుగు)** బేతంచెర్ల పట్టణం లోని శ్రీ సరస్వతీ శిశు మందిరం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో,శ్రీ సరస్వతీ విద్యా పీఠం- కర్నూలు విభాగ్ (కర్నూలు - నంద్యాల జిల్లాలు) స్థాయి ఖేల్ - కూద్ స్పర్ధలు ( ఆటల పోటీలు ) ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంనకుశ్రీ సరస్వతీ విద్యా పీఠం అనంతపురం సమితి అధ్యక్షులు డాక్టర్ జి.రామ కృష్ణా రెడ్డి, (రామ కృష్ణారెడ్డి విద్యా సంస్థల ఫౌండర్) కర్నూలు విభాగ్ కార్యదర్శిఎస్ రాధా కృష్ణ మూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు వీరితో పాటు ఇ వి.మారుతీ కృష్ణన్,జి. హుసేన్ రెడ్డి, గుండా గోపాల్, ఎస్. మద్దులేటీ స్వామి ఎం. ప్రేమ్ స్వ రూప్, పి. నాగ మోహన్ రెడ్డి, బేతంచెర్ల ఎస్ బి ఐ రవితేజ లు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో శ్రీ భరత మాత, శ్రీ సరస్వతీ మాతలకు పుష్పాంజలి ఘటించి, శ్రీ విద్యా పీఠం జెండాను ఆవిష్కర్కించారు. అనంతరం పాఠశాల ఆచార్య మాతాజీలు, మరియు పిఈడిలు బాల బాలికలతో కాగడను వెలిగించి ఆటల పోటీలను లాంచనంగా ప్రారంభించారు. పాఠశాల ప్రధాన ఆచార్యులు ఈటి. తిరుమలేష్ గౌడ్, వై. శ్యాంబాబు,విద్యా పీఠం ఎంఈఓ నాగేళ్ల విజయ్ కుమార్, విజయ మాతాజీ, వెంకట రమణమ్మ, అరుణ మాతాజీ, జ్యోతిక, శకుంతల మాతాజీ, శృతిక, భూలక్ష్మి, సరస్వతి, మాణిక్యం శెట్టి, సురేష్ బాబు మరియు శ్రీ సరస్వతీ హై స్కూల్ విద్యార్థులు సింధూ, మహాలక్ష్మిల భరత నాట్యం మరియు చిన్నారుల కోలాటం ఈ కార్యక్రమం లో మంచి ఆకర్షణగా నిలిచాయి. బేతంచర్ల మద్దిలేటి స్వామి: ఁశ్రీ సరస్వతీ విద్యా పీఠం అనంతపురం సమితి రాధా కృష్ణ మూర్తి

## అధికమవుతున్న కుక్క కాటు కేసులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 27:** బండి ఆత్మకూరు మండలంలో కుక్కకాటు కేసులు అధికమవుతున్నాయని వైద్యాధికారి భావనారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో భావనారెడ్డి మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 5 6 కేసులు నమోదు అవుతూ ఉన్నాయని ఈ విషయంలో చర్య తీసుకొని కుక్కల బెడదను నివారించాలని సభ దృష్టికి తెచ్చారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది వైద్య పరంగా తక్కువ కేసులు నమోదు అయ్యాయని, డెంగు మలేరియా లాంటి కేసులు కూడా నమోదు కాలేదని అన్నారు. ఆయనప్పటికీ గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ ఉన్నామని ఆమె తెలిపారు. ఎలాంటి డయేరియా కేసులు కూడా నమోదు కాలేదని ప్రజలు క్యాన్సర్ వ్యా దులకు గురికాకుండా జాగ్రత్త చర్యగా ఎన్సీఓడీ సర్వే జరుగుతుందని ఆమె తెలిపారు. మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్తగా గ్రామాలలో పారిశుద్ధం పనులను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పాల్గొన్న ఉపాధి హామీ పథకం ఏపీవో వసుధ రెడ్డి, వ్యవసాయ అధికారి పవన్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణవేణి, పశు వైద్యాధికారులు అపర్ణ జోష్ణాలు, శాఖలకు సంబంధించి జరుగుతున్న పనులను గురించి సమావేశంలో వివరించారు.

# మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి.



### జిపిఎస్ జాతీయ అధ్యక్షుడు, మాజీ రాష్ట ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్.

### గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట ప్రభుత్వాలు కృషి చేయాలి.

### ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేరిస్తే ఒప్పుకోము.

### రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంఘాల నేతలు తీర్మానం.

### గిరిజన ప్రజల్లోకి గిరిజన ప్రజా చైతన్య యాత్ర నేటి నుండి శ్రీకారం.

### వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన గిరిజన సంఘ నేతలు,మేధావులు .

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని స్థానిక ఓ ప్రైవేట్ సూరజ్ హెూటల్ నందు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి ఆధ్వర్యంలో వివిధ గిరిజన సంఘాల ముఖ్య నాయకులతో, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న నేటికీ రాష్ట్రంలోని లక్షలాదిమంది గిరిజనులకు కనీసం కూడు గూడు నీడ లేక పరితపిస్తున్నారని, ఇప్పటికీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేక దుర్భరమైన జీవితాలు జీవిస్తున్నారని అన్నారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పొలాలకు దూరం అవుతున్నారని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా గిరిజన జాతీ అభివృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరఫున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. అందుకొరకై మన హక్కుల సంరక్షణ కొరకై సంకటితంగా మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాలన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన్యం ప్రాంతాలకు పరిమితం చేయటం వలన మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా జరగవలసిన అన్యాయం భారీగా జరిగిపోయిందన్నారు. ఇకనైనా మేలుకొని మన హక్కులను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను తీసుకోరాటం చాలా బాధాకరంగా ఉందన్నారు. అభివృద్ధికి నోచక ఇప్పటికీ దిక్కులేని స్థితిలో గిరిజన ప్రజానీకం జీవిస్తున్నారనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించాలన్నారు. **జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ**

1962 నుండి 67 వరకు చట్టసభలకు నిర్వహించిన ఎన్నికల్లో జిల్లాలను ఒక యూనిట్గా తీసుకొని రిజర్వేషన్ అందించడం వలన మైదాన ప్రాంతాల్లో అప్పటి ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉండేది. మైదాన ప్రాంతాల్లో కదిరి, కావలి, మాచర్ల, జగ్గయ్యపేట నాలుగు అసెంబ్లీ స్థానాలకు రిజర్వేషన్ కల్పించి చట్టసభలో ప్రాతినిథ్యం వహించారు కానీ 1967లో ప్రభుత్వ పాలన విధానాల్లో జరిగిన మార్పుల వలన జిల్లా యూనిట్ తీసుకోకుండా రాష్ట్ర యూనిట్ గా తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతాలకే మాత్రమే గిరిజన రిజర్వేషన్ నియోజకవర్గం పరిమితమయ్యాయి. అలా చేయడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 2026 సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో శాసనసభ స్థానాలు 175 నుంచి 225 పెంపునకు కొత్తగా ఏర్పాటు కానున్న ఆ నియోజకవర్గాలలో రాష్ట్ర జనాభాలో సగ భాగంగా ఉన్న





మైదాన ప్రాంత గిరిజనులకు సామాజికంగా, ఆర్థిక, రాజకీయ ఉద్యోగ రంగాలలో ప్రాతినిత్యం లభించేలా మనమందరం పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. జాతి భవిష్యత్తు కోసం, అభ్యున్నతి కోసం, జాతీ వెలుగు కోసం, ఉద్యమ బాట మొదలుపెట్టి ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతాల్లో చేరేలా పోరాడాలన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలిపి ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ రాగుల రాముడు, జాతీయ ఉపాధ్యక్షుడు సాయి నాయక్, జాతీయ గౌరవాధ్యక్షుడు విష్ణు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం బాల నాయక్, జిపిఎస్ యువజన అధ్యక్షుడు హనుమంతు నాయక్, రాయలసీమ జిల్లాల ఇన్చార్జి కదిరి ప్రసాద్ నాయక్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు మంజు నాయక్, ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుంకన్న, తిరుపతి అధ్యక్షులు తేజ నాయక్, వైస్ ప్రెసిడెంట్ రాం బాలాజీ నాయక్, నాగ స్వామి నాయక్, వైస్ ఎంపీపీ శంకర్ నాయక్ సర్పంచ్ శివనాయక్, ఎంపిటిసి వెంకటేష్ నాయక్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు సుధాకర్ నాయక్, ఉపాధ్యక్షులు సాము నాయక్, సలాదారుడు నగేష్ నాయక్, రమేష్ నాయక్, లక్ష్మీ బాయి, నందమూరి నగర్ బాల నాయక్, జనార్దన్ నాయక్, శివుడు నాయక్, రామకోటి నాయక్, బాలు నాయక్, దుర్గా నాయక్, కటారి కృష్ణ నాయక్, లలిత్ నాయక్, సురేష్ నాయక్, పుల్లన్న నాయక్, వివిధ సంఘాల నేతలు హాజరయ్యారు.

## ఉమ్మడి కర్నూలు జిల్లాలో జూన్ నెలలో జరిగిన గ్రామ వార్డు సచివాలయ అక్రమ బదిలీలపై విచారణ జరిపించాలి. సిపిఐ .

### అక్రమ బదిలీలపై ఆధారాలతో సహా లోకాయుక్త కు ఫిర్యాదు చేస్తాం.సిపిఐ.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ఉమ్మడి కర్నూలు జిల్లాలో గత జూన్ నెలలో గ్రామ వార్డు సచివాలయంలో జరిగిన బదిలీలపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు తగిన విచారణ జరిపించి అక్రమంగా బదిలీ అయినా వారి విన్నపాలను విన్నవించు కోవాలని, లేనిపక్షంలో తగిన ఆధారాలతో సహా లోక యుక్తకు ఫిర్యాదు చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గ్రామ వార్డు సచివాలయాల్లో వివిధ శాఖల్లో పని చేస్తున్న 5 సంవత్సరాలు పూర్తి చేసుకుని సాధారణ బదిలీనిపై జీవో నెంబర్ 5ను 12-6-2025 వ తేదీన విడుదల చేసిందని, ఉమ్మడి కర్నూలు జిల్లా లోని గ్రామాల వార్డ్ సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వము ఇచ్చిన జీవో నెంబర్ 5 ను ఉల్లంఘించి వార్డు సచివాలయ ఉద్యోగులను అక్రమంగా బదిలీ చేసినారని విమర్శించారు. ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యేల సిఫార్సులు తీసుకుని రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గి లంచాలు తీసుకుని తమకు అనుకూలమైన వారిని అక్రమ బదిలీలు చేశారని వీరిపై సమగ్ర విచారణ జరిపించి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 5ను అమలు చేసే విధంగా ప్రయత్నించాలని, లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తగిన ఆధారాలతో లోకాయుక్త కు ఫిర్యాదు చేస్తామని నాయకులు హెచ్చరించారు.

## ఘనంగా నాగదేవత విగ్రహ ప్రతిష్ఠాపన

**హెూళగుంద. పల్లె వెలుగు జులై 27** మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో ఆదివారం నాగదేవత ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. నాగదేవత విగ్రహాలతోపాటు శివలింగం, బసవేశ్వర విగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకుడి ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజలు కొనసాగాయి. గణపతిపూజ, అభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం, శివగీత, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని పాడిపంటలతో ప్రజలు సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని ప్రార్థించడం జరిగింది...ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు యువకులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# రైతులకు అవసరమైన యూరియా ఇవ్వాలి

## రైతు సంఘం డిమాండ్



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 27 : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ ఏడాది మే నెలలోనే వర్షాలు పడడంతో రైతులందరూ ఉత్సాహంగా గతంలో జరిగిన నష్టాలను మరిచిపోయి కొత్తగా పూలు చేసి నంద్యాల జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న, సోయాబీను, మినుములు, సాలు వరి తదితర పంటలు వేశారని అన్నారు. ఎస్ఆర్బిసి, తెలుగు గంగ కు రిజర్వాయర్, కేసి కెనాల్ కు రైతుల ఆందోళన ఫలితంగా నీళ్లు వదిలారని రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సంతోషంలో రైతుల పంటలను కాపాడుకునే క్రమంలో జూన్ నెల జూలై 10, 15 దాకా వర్షాభావ పరిస్థితి ఏర్పడడంతో రైతులు దిగులు చెందే పరిస్థితిలో ఉన్న సమయంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా పడ్డాయని గుర్తు చేశారు. వేసిన పంటలు బాగా పెరిగే సమయంలో యూరియా రైతులకు అందుబాటులో లేకుండా పోవడంతో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీ నాయకత్వాన బండి ఆత్మకూరు మండలం ప్రధాన కేంద్రంలో రాస్తారోకో చేసి రైతులకు అవసరమైన ప్రభుత్వ రేటుకు అంటే 266 రూపాయలకే ఇవ్వాలని సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్ పేర్కొన్నారు. జిల్లాలో రైతులు చాలా ఇబ్బందులు పడుతూ 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇతర మండలాల్లో కూడా జరుగుతుందేమో అన్న ఆశతో రైతుల పనులు వదులుకొని పోయే పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు. ఒకవైపు వ్యవసాయ అధికారులు ప్రజాప్రతినిధులు మన జిల్లాలో కావాల్సిన అంత యూరియా ఉందని ప్రచారం చేస్తున్నారు కానీ, ఆర్బికే కేంద్రాలలో రాణి సొసైటీలలో గాని ప్రైవేట్ డీలర్లను విచారించిన 10 రోజులుగా యూరియా అందుబాటులో లేదని చెప్తున్నారు అని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారులకు ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో ఈ యూరియా కొరత ఏర్పాటుకు కారణమైందని అన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కాగానే అవసరమైన ఎరువులు యూరియా విత్తనాలు వీటిని ఆర్బికే కేంద్రాలు ప్రాథమిక సొసైటీలు అందుబాటులో ఉంచే ప్రయత్నం చేసినట్లుగా లేదని అన్నారు. వారు ముందస్తు ప్రణాళిక వేసినట్లయితే రైతులకు ఏ అవస్థలు ఉండేవి కాదని అన్నారు 350 నుంచి 500 దాకా అమ్మేటువంటి పరిస్థితి ఉందన్నారు. మామూలు చిన్న స్వర్ణకారు రైతులకు యూరియా దొరికే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారని ఈ సీజన్లో సరైన టైంలో యూరియా చేయకపోతే పంటలు దిగుబడి తగ్గిపోయి రైతులు తీవ్రమైన నష్టాలకు గురి అవుతారని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు ప్రధానంగా జిల్లా కలెక్టర్ ప్రజా ప్రతినిధులు తగు చర్య తీసుకొని మన జిల్లాకు అవసరమైన ఎరువులను తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామచంద్రుడు రైతు సంఘం జిల్లా నాయకులు నరసింహులు, జాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు. ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.



మహానంది, పల్లె వెలుగు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో కార్డెన్‌సర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అనుమానితుల ఇళ్లు, షాపులలో సోదాలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని ఐదు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు..చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అబాగ్యులకు రైల్వే స్టేషన్ దగ్గర అన్నదానం



నంద్యాల . జూలై 26. (పల్లె వెలుగు ):భాను స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలా%శీ% వర్ధంది సందర్భంగా అబాగ్యులకు రైల్వే స్టేషన్ దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమం లో పాల్గొన్న సభ్యులు మిడుతూరి లక్ష్మి దేవి, దనాల అఖిల్, విజయ్ పాల్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణ మాసం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామిని దర్శించుకున్న బుట్టా రేణుక దంపతులు





ఎమ్మిగనూరు పల్లె వెలుగు జులై 27 శ్రావణ మాసం పర్వదినం సందర్భంగా ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి వారిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నేత బుట్టా శివనీలకంఠ తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి కే. సునీల్ కుమార్, జిల్లా మేధావుల ఫోరం కార్యదర్శి అగ్రహారం నాగిరెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు,పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బోయ రాజు, పట్టణ మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి,25వ వార్డు ఇంచార్జ్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు



## కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం ఎమ్మెల్యే



సి.బెళగల్ పల్లె వెలుగు జూలై సి.బెళగల్ మండలంలోని కొత్తకోటలో గల రేమట ఎత్తిపోతల పథకం ద్వారా ఆదివారం నీటిని విడుదల చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముందుగా పూజలు చేసి గంగమ్మకు జల హారతి ఇచ్చి స్విచ్ ఆన్ చేసి నీటిని వదిలారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వా లక్ష్యంఅన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బియు వెంకటేశ్వర్లు రేమట గ్రామం సర్పంచ్ కె పెద్ద వెంకన్న రాఘవరెడ్డి తిమ్మప్ప గుడిపాడు మహేశ్వర్ రెడ్డి హరి ధనుంజయ్ పౌలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఏజీ కళాశాల అధ్యాపకునికి మూడు బంగారు పథకాలు




మహానంది, పల్లె వెలుగు మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో పనిచేసే అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వై. పవన్ కుమార్ రెడ్డికి మూడు బంగారు పతకాలు లభించినట్లు వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ వి. జయలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. ఈనెల 24వ తేదీన విజయవాడలో జరిగిన ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 57వ స్నాతకోత్సవంలో భాగంగా, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మూడు బంగారు పథకాలు, ధృపత్రాలను అందజేసి అభినందించడం జరిగిందన్నారు.పవన్ కుమార్ రెడ్డి పిహెచ్డి డిగ్రీలో వర్షాధారిక ఎర్ర నేలల్లో రెండు పర్యాయాలు స్వల్పకాలిక కంది పంటలు, ఉత్పాదకత, లాభదాయకత అనే పరిశోధన అంశాన్ని తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల సీనియర్ ప్రొఫెసర్ సేద్య విభాగం అండ్ హెడ్ డాక్టర్ వి. చంద్రిక పర్యవేక్షణలో పూర్తి చేశారన్నారు.ఈ క్రమంలోని ఆయన యూనివర్సిటీ స్థాయిలో అధిక గ్రేడ్ పాయింట్లు (ఓ. జీ. పీ. ఏ) సాధించారు. ఒకేసారి మూడు బంగారు పతకాలు సాధించిన పవన్ కుమార్ రెడ్డికి మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. జయలక్ష్మి, ప్రొఫెసర్లు డాక్టర్ మల్లీశ్వరరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే బుడ్డాకు అభినందనలు.

మహానంది, పల్లె వెలుగు వన్య ప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ సభ్యులుగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎన్నికైనారు. ఆదివారం మసీదుపురం తెదేపా నేత,మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే బుడ్డాకు శుభాకాంక్షలు తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ, అడవుల అభివృద్ధికి విశిష్టమైన సేవలు అందించాలని ఆకాంక్షలు వెలుబుచ్చారు.

# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన బీ.వీ మోహన్ రెడ్డి,

**కన్నతల్లిగా ఎమ్మిగనూరు ప్రజలను భావించారు**

**ఎంతో మంది జీవితాలను వెలుగు నింపిన వ్యక్తి బీవీ**

**ఆయన ఆశయ సాధనతో ముందుకెళ్తాం**

**సోమప్ప సర్కిల్ ను ఆధునికరణ చేస్తాం..**

**ఇబ్బంది అనుకుంటే జాతీయ జెండాను శివ సర్కిల్ లో ఏర్పాటు చేస్తాం**

**వైసీపీ తప్పుడు ప్రచారాలను తిట్టుకొట్టాలి**

**బీవీ మోహన్ రెడ్డి వర్ధంతి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 27 ఎమ్మిగనూరు ప్రాంత ప్రజల కోసం, ఈ ప్రాంత అభివృద్ధి కోసం క్రమశిక్షణతో పనిచేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానీయుడు మా తండ్రి దివంగత మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం బీవీ.మోహన్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో సోమప్ప సర్కిల్ లోని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఒక సాధారణ వ్యక్తిగా ఉండి ఎమ్మినూరు ప్రజల ఆశీర్వాదంతో బీవీ.మోహన్ రెడ్డి తిరుగులేని వ్యక్తిగా ఐదుసార్లు ఎమ్మెల్యే గా, ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రివర్గంలో పని చేశారని గుర్తు చేశారు. తన కుటుంబసభ్యుల కంటే ఎమ్మిగనూరు ప్రజలతోనే బీవీ మోహన్ రెడ్డి కి అనుబంధం ఎక్కువగా ఉండేదని వ్యాఖ్యానించారు. పేదోడు వస్తే వారితో పాటు మా తండ్రి బీవీ మోహన్ రెడ్డి క్రింద నేల మీద కూర్చుని ప్రజా సమస్యలను పరిష్కరించేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఎంతో మంది నాయకులకు రాజకీయ ఓనమాలు నేర్పిన గొప్ప రాజకీయ గురువు బీ.వీ మోహన్ రెడ్డి నే అని స్పష్టం చేశారు. పద్మశ్రీ మాచాని సోమప్ప ఎమ్మిగనూరు అభివృద్ధికి బాటలు వేస్తే అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళ్లిన ఘనుడు నా తండ్రి బీవీనే అన్నారు. ఎమ్మిగనూరు చేనేత పితామహుడు పద్మశ్రీ మాచాని సోమప్ప సర్కిల్ ను ఆధునికరణ చేస్తామని, జాతీయ జెండాతో సోమప్ప ని గౌరవిస్తే కొందరు వ్యతిరేకిస్తున్నారని, ఇబ్బంది అనుకుంటే అతి త్వరలోనే ఎన్టీఆర్ విగ్రహాన్ని శివ సర్కిల్ ను ఏర్పాటు చేసి అక్కడ జాతీయ జెండాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. బీవీ ఆశయా సాధన కోసం ఈ ప్రాంత ప్రజల తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 1980 కోట్లతో రైతుల కొరకు ఆర్డీఎస్ ప్రాజెక్టు ఎంతో కష్టపడి తీసుకొచ్చానని దీని ద్వారా మూడు మండలాల రైతులకు సంపూర్తిగా నీళ్ళు అందుతాయని కానీ ఆ ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం అడుగు కూడా ముందుకు తీసుకువెళ్ళలేదని విమర్శించారు. తిరిగి ఆ ప్రాజెక్టును మంజూరు చేయించుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రజల గుండెల్లో ఉన్న బీవీని ఎవరు మార్చలేరన్నారు. పట్టణానికి జీడీపీ ప్రాజెక్టు ద్వారా 24 గంటల పాటు తాగునీరు అందిస్తామని తెలిపారు. అంతకు మునుపు సభలో టీడీపీ నాయకులు ఈ ప్రాంతానికి బీవీ మోహన్ రెడ్డి చేసిన సేవలను, మధురస్మృతులను వారు స్మరించుకున్నారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు, బీ.వీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

సి బెలగల్ పల్లెవెలుగు జూలై సి బెళగల్ మండల ప్రజలు ప్రజా సమస్య పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని బెలగల్ మండల తాసిల్దార్ వెంకటలక్ష్మి ప్రకటన ద్వారా తెలిపారు ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయాలలో అధికారుల ఆధ్వర్యంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలను స్వీకరించి పరిష్కరించేదరు కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ వెంకటలక్ష్మి సూచించారు







**మండల విస్తృత స్థాయి సమావేశం**
**గ్రామ గ్రామంలో వైసీపీ కార్యకర్తలను**
**కాపాడుతూ వాళ్ళ సమస్యలు తెలుసుకుంటూ**
**ఐక్యంగా ఉండి లోకల్ బాడీ ఎలక్షన్ లో భారీ**
**మెజారిటీతో గెలుపొంది**
**వచ్చే 2029 ఎన్నికలలో మంచి మనసున్న**
**బుట్టా రేణుక ని ఎమ్మెల్యే గా**
**భారీ మెజారిటీతో గెలిపించాలని**
**బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ**
**బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు మేలు**
**చేసే దిశలో ఉంటాడని**

నందవరం పల్లె వెలుగు జూలై 27 ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆదేశాల మేరకు నందవరం మండలం కన్వీనర్ శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో నందవరం మండల కేంద్రంలో మునిస్వామి సినిమా టాకీస్ హాల్ లో మండల విస్తృత స్థాయి బాబు షూరిటీ మోసం గ్యారంటీ బాబు మేనిఫెస్టో రీ కాలింగ్ కార్యక్రమాన్ని ముందుగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి,భారీ జనసంద్రహంతో ర్యాలీతో వెళ్లి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుట్టా రేణుక మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసే పరిపాలనకు గతంలో వైసీపీ పరిపాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన పరిపాలనకు తేడా ప్రజలకు వివరించాలని,ఎన్నికల ముందు అధికారం కోసం చంద్రబాబు అనేక హామీలు ఇచ్చారు,కాని ఇప్పుడు ఏడాది గడిచినా వాటిని అమలు చేయలేదని,రైతులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఇన్సూరెన్స్ పేరు తో రైతులు ఒక్క హేక్టరుకు 2500 వరకు చెల్లించాలని,చెల్లించిన ఇన్సూరెన్స్ వస్తుందో లేదో అని రైతులు దిగులు పడుతున్నారని,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రైతుల ఒక్క రూపాయి చెల్లిస్తే ఇన్సూరెన్స్ వర్తించిందని గుర్తు చేశారు,ఇప్పుడున్న ఈ కూటమి ప్రభుత్వంలో ఒక్క యూరియ బస్త కావాలంటే ఉదయం నుంచి రైతులు లైన్ లో నిలబడాలి నిలబడాల్సి వస్తుందని,ఆడబిడ్డ నిధి అని హామీ ఇచ్చి ఇప్పుడు అమలు చేయమంటే రాష్ట్రాన్ని అమ్మేయాలని అంటున్నారు, 30 సంవత్సరాలు అనుభవం అని చెప్పుకునే మీకు అప్పుడు తెలియలేదా అని,బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం అని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదు అని,సంవత్సరానికి మూడు సిలిండర్ అని అది కూడా సరిగ్గా పనిచేయలేదని,నిరుద్యోగ యువతకు నెలకు ?3000 వరకూ భృతి అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి కానీ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నిరుద్యోగుల ఖాతాల్లో పడలేదు అని,50 సంవత్సరాలకె పింఛన్ ఇస్తామని ఇప్పటి వరకు ఇది అమలు చేయలేదని, కేవలం 1000 రూపాయలు పెంచి గొప్పలు చెప్పుకుంటున్నారని, మోసకారి చంద్రబాబు మోసం చేయడంలో దిట్ట అని ఈవిషయాలన్నీ ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు.అలాగే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టాలని అని వైఎస్సార్సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం ఉద్దేశం ఇదేనని చెప్పారు.ప్రజలకు ఇచ్చిన బ్రోచర్లోని క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే చంద్రబాబు మోసాలు తేటతెల్లమవుతాయని చెప్పారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా ప్రజలకు ప్రతి కార్యకర్త అవగాహన కల్పించి వైసీపీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు గడపగడపకు తిరిగి వైసిపి బలోపేతం చేసి రానన్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనదేనన్నారు.రీ కాల్ చంద్రబాబు మేనిఫెస్టో గురించి క్లుప్తంగా వివరించి ప్రతి గడపకు చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను వివరించాలని ప్రతి గ్రామాలలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందవరం మండలం కన్వీనర్ శివారెడ్డి గౌడ్,రాష్ట్ర మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శి కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం అధికారప్రతినిధి గడ్డం నారాయణరెడ్డి,జెడ్పిటిసి నిఖిల్ చక్రవర్తి,సర్పంచ్ సావిత్రమ్మ, నియోజకవర్గ వివిధ విభాగాల అధ్యక్షులు నాయకులు నజీర్ అహ్మద్,సోమలగూడూరు వెంకటేశ్వర రెడ్డి నది కైరవాడి చాంద్ బాషా,మండల వివిధ విభాగం నాయకులు,నరహరిరెడ్డి, నది కైరవాడి వెంకటేష్,పల్లె సూర్య ప్రకాష్ రెడ్డి,నరసరాజు,కోటేశ్వరరావు,చాందు తాత,నడిపి షేక్ సాబ్,మోహన్ రెడ్డి,గడ్డం ప్రకాష్ రెడ్డి, సోమన్న,సర్పంచులు,ఎంపిటిసిలు, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు ఎంకే శివప్రసాద్, గోనెగండ్ల మండల కన్వీనర్ వేముగోడు కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





## వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న మంత్రి సీతక్క.





**- తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలు**
**- 2026 మేడారం మహా జాతరకు 150 కోట్లతో శాశ్వత పనులు చేపట్టడం జరుగుతుంది**
**- వన దేవతల ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వానికి ఉండాలి**
**- కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పలువురు బిఆర్ఎస్ నాయకులు**
**- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా ప్రతినిధి జులై 27 (పల్లె వెలుగు న్యూస్)
ఈ రోజు తాడ్వాయి మండలం లోని శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.

అనంతరం తల్లుల ప్రగణనములో రాబోయే 2026 మహా జాతరకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు

**ఈ సందర్భంగా మాట్లాడుతూ** కుంభమేళాను తలపించే ఈ సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పటిష్టంగా... ప్రణాళికాబద్ధంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. జాతరలో తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల ఏర్పాటు, విద్యుత్ శాఖ సేవలు, రోడ్ల మరమ్మతులపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక నిధులు కేటాయించిడం జరిగిందని ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది అని ములుగు జిల్లాలో ఈ జాతర జరుగుతుంది. ముఖ్యంగా.. జాతర సమయంలో భక్తులు, వీఐపీలు బస చేయడానికి వీలుగా మేడారంలో గెస్ట్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి సీతక్క అన్నారు అనంతరం తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు సమ్మక్క సారలమ్మ పోలింగ్ స్టేషన్ మరియు ఆటో మొబైల్ షాప్ ను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క. ఈ రోజు తాడ్వాయి మండలంలోని మేడారం లో శ్రీ సమ్మక్క సారలమ్మ పోలింగ్ స్టేషన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క. అదే విధంగా ములుగు జిల్లా కేంద్రములో శ్రీ రాజరాజేశ్వర ఆటో మొబైల్ షాప్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# సోమవారం నాగుల చవితి.



రుద్రవరం. పల్లె వెలుగు : సోమవారం అనగా 28 వ తేదీన నాగుల చవితి పండుగను జరుపుకోవాలని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం లో వచ్చే శుద్ధ చవితి రోజున నాగుల చవితి పండుగను అలాగే మంగళవారం గరుడ పంచమి జరుపుకోవాలన్నారు. పండుగ సందర్భంగా పుట్టలలో పాలు పోయడం నైవేద్యం పెట్టడం తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ కాబట్టి నాగేంద్ర స్వామికి పూజలు చేయడం వల్ల సకల అరిష్టాలు తొలగిపోయి సుఖశాంతులతో ఉంటారు. అలాగే పాడి పంటలు సకల సంపదలతో ఉండాలని భక్తులు పూజలు చేస్తారు. కావున మండల ప్రజలు ఈ పండుగను సుఖశాంతులతో జరుపుకోవాలని ఆయన కోరారు.

## అనారోగ్యంతో మృతి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు మాట్ల కరుణాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి గారు, మాజీ రెడ్ కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి ....



ములుగు జిల్లా ప్రతినిధి జులై 27( పల్లె వెలుగు న్యూస్) వెంకటాపూర్ (రామప్ప) టిఆర్ఎస్ పార్టీ తరపున చనిపోయిన కుటుంబానికి 20,000 ఆర్థిక సహాయం అందజేత... ఈ రోజు వెంకటాపూర్ మండలంలోని వెలుతుర్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మాట్ల కర్ణాకర్ రెడ్డి అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఈరోజు వారి స్వగృహానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి%ఁ% మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ,.... అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ తరపున మాట్ల కరుణాకర్ రెడ్డి కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆమె అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్క రమేష్, మాజీ జెడ్పిటిసి గై అశోక్ రుద్రమదేవి, ఆషాడపు దేవేందర్, వీరమల్ల ప్రకాష్, న్రర భద్రయ్య, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మసిపెద్ది దేవేందర్, శీలం మధు, ఇరుప విజయ, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

### ఫంక్షన్ హాల్ నిర్వాహకుల శీను కృష్ణ
### రాజు మహమ్మద్ రమేష్ లను అభినందించిన
### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ జూలై27 పల్లె వెలుగు దినపత్రిక యువత స్వయం ఉపాధి రంగాల ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలో ని బొల్లంపల్లి చౌరస్తా ప్రక్కన నూతనంగా నిర్మి స్తున్న ఫంక్షన్ హాల్ కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు..యువత సోయం ఉపాధి ద్వారా ఆర్థికంగా పైకి ఎదగాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా ఉం టుందని అన్నారు.ఫంక్షనల్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించి శాలువాలతో సన్మానిం చారు.ఈ కార్య క్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉమా సంజీవ్ కుమార్ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతి రెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాజీ ఎంపీపీ జయప్రకాష్ బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు అందోజు శ్రీనివాస్ చారి. కాంగ్రెస్ నాయకులు పర్వత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి మట్ట వెంకటయ్య గౌడ్ మాజీ సర్పంచ్ అపర్ణ తిరు మల్ రావు మాజీ ఎంపిటిసి హనుమంత్ నాయ క్ నాయ కులు పుల్లయ్య శేఖర్ కృష్ణారెడ్డి శంకర్ నాయక్ ఎండి రషీద్ హరికిషన్ నాయక్ కార్డు రామ్ అరుణ్ నాయక్ ఆంజనే యులు లక్ష్మణ్ తిరు పతి రెడ్డి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట రూరల్ మండల స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల

అచ్చంపేట జులై 27 పల్లె వెలుగు దినపత్రిక అచ్చంపేట పట్టణం మాజీ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు గారి నివాసంలో మండల అధ్యక్షురాలు కాత్రావత్ జ్యోతి గారి అధ్యక్షతన నిర్వహించబడింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మండల స్థానిక ఎన్నికల ప్రభారి బిజెపి జిల్లా ఉప అధ్యక్షులు రమేష్ రావు గారు మాట్లాడుతూ.లి రాబోయే %వీుజ ్గుజ% స్థానిక ఎన్నికలు మన పార్టీకి అత్యంత కీలకం మన ప్రాంత ప్రజల ఆశలు ఆశయాలు మన బీజేపీ పార్టీ పైనే ఉన్నాయి మనం ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించబోతున్నాం ప్రతి ఇంటికి వెళ్లి మన పార్టీ చేసిన అభివృద్ధి పనులను మనం రాబోయే రోజుల్లో చేసే అభివృద్ధి కార్యక్రమాలను మనం చెప్పి మన అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించుకోవాలని ప్రజలకు మనము ఎప్పుడూ అందుబాటులో ఉంటే ప్రజలంతా మన వైపు చూస్తారు ఈ ప్రాంత ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడానికి మనం కృషి చేస్తే వారిలో ఒకరిగా కలిసిపోవాలి నిజాయితీ నిబద్ధతతో పని చేస్తేనే ప్రజల మద్దతు లభిస్తుంది మన గెలుపు మన పార్టీ గెలుపు మన ప్రాంత ప్రజల గెలుపు కావాలని మనమందరం అహర్నిశలు కష్టపడి మన ఐక్యత మన బలం మనం కష్టపడితే విజయం మనదే ప్రజలకు సేవ చేయడమే మన లక్ష్యం ఎన్నికల్లో మనం సత్తా చాటుదాం రానున్న రోజుల్లో ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో పెద్ద ఎత్తున విజయం సాధించి తీరుతామని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో లిబిజెపి రాష్ట్ర మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు కమల, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముక్తాల రేణయ్య గారు మాజీ మండల అధ్యక్షులు వరికుప్పల ఆంజనేయులు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అఖిల్ రెడ్డి గారు జిల్లా గిరిజన మోర్చా నాయకులు పత్య నాయక్ గారు,లితదితరులు పాల్గొనడం జరిగింది.



# సింగరేణి యాజమాన్యం లాభాల వాటా ప్రకటించాలి..

**-కార్మికుల సొంతింటి కల నెరవేర్చే దిశగా ఏఐటీయూసీ కృషి**

**-గుర్తింపు సంఘంగా మూడుసార్లు స్ట్రక్చర్ మీటింగులు నిర్వహించాం**

**-విద్య, వైద్యం, నివాసంపై అధిక ప్రాధాన్యత..**

**ఏఐటీయూసీని విమర్శించే అర్హత ఇతర సంఘాలకు లేదు**

**ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్**

**భూపాలపల్లి జులై 27 పల్లె వెలుగు ప్రతినిధి:** సింగరేణిలో యాజమాన్యం లాభాల వాటాను ప్రకటించాలని ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా కోరడం జరిగిందని, త్వరలోనే లాభాల వాటా ప్రకటిస్తారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు తెలిపారు.ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. లాభాల వాటా గతంలో 33 శాతం ఇవ్వడం జరిగిందని, ఈసారి 35 శాతం ఇవ్వాలని యాజమాన్యం ను కోరడం జరిగిందని త్వరలోనే లాభాల వాటా ప్రకటన జరుగుతుందన్నారు. గతంలో టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు ఒక్క స్ట్రక్చర్ మీటింగ్ జరగలేదని, ఇప్పటికే మూడుసార్లు గుర్తింపు సంఘంగా స్ట్రక్చర్ మీటింగులు నిర్వహించడం జరిగిందని, స్ట్రక్చర్ మీటింగ్లో కొన్నిటికి యాజమాన్యం అంగీకరించి సర్క్యులర్ కూడా జారి చేసిందని తెలిపారు. కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చే దిశగా యాజమాన్యంతో చర్చించడం జరిగిందని దానికి యాజమాన్యం కమిటీ వేసిందని త్వరలోనే కమిటీ రిపోర్టు రాగానే కార్మికుల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు.అట్లాగే కార్మికుల విద్య, వైద్యం, సొంతింటి కోసం ఏఐటీయూసీ అధిక ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. త్వరలోనే విద్య విషయంలో సెంట్రల్ సిలబస్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వైద్యం విషయంలో హైదరాబాదులో యాజమాన్యం ప్రత్యేక హాస్పిటల్ ఏర్పాటు కోసం యాజమాన్యంతో చర్చించడం జరిగిందని, కార్మికుల సొంతింటి కల కోసం కమిటీ వేయించామని, డిస్మిస్ కార్మికుల మళ్లీ అవకాశాలు కల్పించాలని, మూడు సంవత్సరాల కాలంలో 100 మస్టర్లు 45 సంవత్సరాలు ఉంటే తీసుకుంటామని యాజమాన్యం తెలపడంతో వన్ టైం సెటిల్మెంట్ ద్వారా ఐదు సంవత్సరాలు 100 మస్టర్లు ఉండే విధంగా డిస్మిస్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. అట్లాగే మారుపేర్ల సమస్యను పరిష్కరించి వారి పిల్లల కు ఉద్యోగాలు ఇవ్వడం కోసం యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు.ఈపీ ఆపరేటర్ల ప్రమోషన్ గురించి యాజమాన్యంతో మాట్లాడడం జరిగిందని, కోల్ ఇండియాలో మాదిరిగానే పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ తగ్గించాలని కోరడం జరిగిందని, అందుకు యాజమాన్యం కోల్ ఇండియాలో లాభాల బాట ఇవ్వడం లేదు కదా అని తేల్చి చెప్పడం జరిగిందని అన్నారు. 2000 సంవత్సరంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం గా ఉన్నప్పుడు కేవెల్ మహేంద్ర పోరాటంతో లాభాల వాటా సాధించుకోవడం జరిగిందని యాజమాన్యం రెండిటికి ముడి పెట్టరాదని ఇన్కమ్ టాక్స్ తగ్గించే విధంగా చూడాలని కోరడం జరిగిందన్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి కార్మికుల పక్షాన పోరాడుతుంటే ఆరున్నర సంవత్సరాలు టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా అధికారంలో ఉండి ఎన్నికలు నిర్వహించకుంటే మాట్లాడని ఇతర సంఘాల నాయకులు ఏఐటీయూసీ పై విమర్శ చేయడం వారికి అర్హత లేదని అన్నారు. సోదర ఐ ఎన్ టి యు సి నాయకులు ఏఐటీయూసీ చేసిన ప్రతి పనిని మా ప్రభుత్వం చేస్తుందని చెప్పుకుంటున్నారని, ప్రభుత్వం సింగరేణి సుమారు 34 నుండి 40,000 కోట్ల బకాయి చెల్లించవలసి ఉంది బకాయిని చెల్లించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి కానీ ఏఐటీయూసీని విమర్శించే పనిగా పెట్టుకున్నారని, అప్పుడు ఇప్పటికి కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహించి కార్మికుల పక్షాన పోరాడే ఏకైక సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని అన్నారు. ఇప్పటికైనా కార్మికులు ప్రతి విషయాన్ని గమనించాలని రాబోయే రోజులలో మీకు ఇచ్చిన హామీ ప్రకారం కార్మికుల ప్రతి సమస్యను నెరవేర్చే దిశగా ఏఐటీయూసీ పోరాడుతుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, గంగసరపు శ్రీనివాస్, కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సోతుకు ప్రవీణ్ కుమార్ కార్యదర్శి సదయ్య తదితరులు పాల్గొన్నారు.




## కేటీఆర్ చేతుల మీదుగా ఇస్సిపేట మాజీ సర్పంచ్ కొడారి కొంరయ్య యాదవ్ విగ్రహావిష్కరణ



**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జులై 27** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి. మండల ఇస్సిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొడారి కొంరయ్య యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన పెద్ద కుమారుడు..తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు..చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, రెండవ కుమారుడు కొడారి రఘుపతి, మూడవ కుమారుడు కొడారి రాజులు గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కాగా ఈ విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్..రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును కొడారి రమేష్ యాదవ్ ఆహ్వానించగా..వెంటనే ఆహ్వానానికి స్పందించిన కేటీఆర్ కొడారి కొంరయ్య విగ్రహావిష్కరణకు ఆదివారం హాజరు కాగా..కొడారి కొంరయ్య వీరాభిమానులు, అభిమానులు, ప్రజలు తండోపతండాలుగా కదిలి వచ్చారు ఈ విగ్రహావిష్కరణకు విచ్చేసిన జన సందోహాన్ని ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన కొడారి ఐలమ్మ-రాజయ్య దంపతులకు జన్మించిన కొడారి కొంరయ్య యాదవ్ చిన్నప్పటినుండే వ్యవసాయ పనులకు తల్లిదండ్రులకు ఆసరాగా ఉంటూ..గ్రామ అభివృద్ధియే తన లక్ష్యమంటూ తోటి స్నేహితులతో రచ్చబండ కార్యక్రమాలను నిర్వహించేవాడని, ఈ క్రమంలో రాజకీయ రంగ ప్రవేశం చేసి రెండు దశాబ్దాలకు పైగా అలుపెరుగని కార్యక్రమాలను నిర్వహిస్తూ..ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేవాడని ఆయన కొనియాడారు. ఈ క్రమంలో ఆయనను గ్రామ ప్రజలు 2009 సంవత్సరంలో సర్పంచ్ గా గెలిపించుకోగా..2018 వరకు 9 సంవత్సరాల పాటు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. ఆయన అడుగుజాడల్లో ఆయన పెద్ద కుమారుడు కొడారి రమేష్ యాదవ్ ఆయన ఆశయ సాధన కోసం కంకణ బద్ధుడై నిరంతరం ప్రజాసేవ చేయాలనే తపనతో గ్రామాన్నిఅన్ని విధాల అభివృద్ధి, చేస్తూ ప్రజలందరూ అభిమానం చూపిస్తారని, ఆ అభిమానం కీర్తిశేషులు కొడారి కొంరయ్య యాదవ్ చేసిన పనులలో, ఆయన పెద్ద కుమారుడు మరియు అతని పెద్ద కోడలు మాజీ సర్పంచ్ కొడారి సునీత యాదవ్ చేసిన మంచి పనులకు ప్రజలు తమ అభిమానాన్ని చూపిస్తున్నారని కొనియాడారు. కొడారి కొంరయ్య ప్రజా ప్రతినిధికి ఒక పర్యాయపదం లాంటివాడని, ప్రజా సేవకుడిగా తగిన గుర్తింపు పొంది..ప్రజలలో స్థిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పటిష్టత కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





### మంత్రి శ్రీధర్ బాబు

**భూపాలపల్లి జులై 27 పల్లె వెలుగు ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భవిష్యత్ లో పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని ఎవరూ అధైర్యపడవద్దని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య కార్యవర్గ తిరుమల, కమిటీ సభ్యులు ఆదివారం రాత్రి మంత్రిని కలిసి ఒక్కొకరుగా సన్మానం చేశారు. రాబోయే కాలంలో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ శ్రేణులకు తెలిపారు. పదవులు ఆశించిన నాయకుల వద్దకు ఇంటికి వెళ్లి కలిసి మాట్లాడాలని పదవులు వచ్చిన సమయంలో అందరూ హుందాగా కలుపుకొని పనిచేయాలని కాంగ్రెస్ శ్రీధర్ బాబు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్ష పార్టీలో నాయకులు విమర్శించినప్పుడు అదే స్థాయిలో నాయకులు, కార్యకర్తలు మాట్లాడాలని ఆదేశించారు. కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతగాని తిరుమల సమ్మయ్య వైస్ చైర్మన్ బ్రహ్మారెడ్డి, డైరెక్టర్ లు రామగుండం శ్రీనివాస్, పిల్లమారి రమేష్, మహేష్ తిరుపతిరావు, ఇర్షాద్, ములకల శ్రీనివాస్ రెడ్డి, గోమాస సదువలి, పోత రామకృష్ణ, దాసరి సంతోష్, జాటోత్ రాజారాం నాయక్, పాగె రాజయ్య, ముక్క శ్రీనివాస్, నడిపెల్లి భారతి లు శ్రీధర్ బాబును ఒక్కొక్కరుగా శాలువాతో సత్కరించారు.

**గ్రంథాలయ చైర్మన్ రాజబాబు కు సన్మానం** భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబును మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. పాలపల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న పాటారం మండల కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి లు రాజబాబును శాలువాతో సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అయిత రాజిరెడ్డి, మంథని, కమాన్పూర్ మార్కెట్ కమిటీల చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కే ఎల్ ఐ డీ 82 కాల్వను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**త్వరలోనే మండలానికి సాగునీరు ఎమ్మెల్యే**



**వెల్దండ జూలై27 (పల్లె వెలుగు దినపత్రిక)** మండల పరిధిలోని గుండాల సమీపంలో ఉన్న కే ఎల్ ఐ డీ 82 కాలువను కాంగ్రెస్ పార్టీ నాయ కులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ గత వారం రోజుల క్రింద కొల్లాపూర్ దగ్గర మంత్రి తో కలిసి సాగునీరును విడు దల చేసామని తెలిపారు. కాలువల గుండా ఉన్న ముళ్ళ చెట్లను తొలగించే కార్యక్రమం చేప ట్టా మని తెలిపారు. అతి తొందరలోనే సాగు నీరు మండలానికి చేరుతుందని రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్య క్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ వావి ళ్ళ ఉమా సంజీవ్ కుమార్ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ కిసాన్ సెల్ తాలూ కా అధ్యక్షులు రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు ఎండి అలీ ఎండి రషీద్ పుల్లయ్య శేఖర్ హరి కిషన్ అరుణ్ నాయక్ అంజయ్య ఆంజనేయు లు రైతులు ఉన్నారు.

# ఆదివాసీ మారణ హోమాన్ని నిలిపివేయాలి

### మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

**భూపాలపల్లి జులై 27 పల్లె వెలుగు ప్రతినిధి:** ఆదివాసి మరణ హోమాన్ని ఆపరేషన్ అగర్ను నిలిపి వేసేందుకు మావోయిస్టుల తో వెంటనే కేంద్ర ప్రభుత్వం బెక్షరతుగా చర్చలు జరపాలని ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక డిమాండ్ చేసింది. మధ్య భారతంలో ఆపరేషన్ కగార్ తో సాగుతున్న ఆదివాసుల హననానికి వ్యతిరేకంగా ఆదివారం కాటారం మండల కేంద్రం లోని అయ్యప్ప కల్యాణ మండపంలో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభ నిర్వహించారు. కన్వీనర్ మడిమడుగుల మల్లన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు మాట్లాడుతూ 1996 పేసా చట్టం, 2006 అడవి హక్కుల చట్టాన్ని అమలు పరచకుండ నరమేధాన్ని కొనసాగిస్తూ ఆదివాసీల ఉద్యమాలకు నిశ్శబ్దం చేసి వనరులను కార్పొరేట్ లకు అందించడానికి చేస్తున్న మోడీ, అమిత్ షా చేస్తూన్న ఆర్థిక విధానాలను ఖండించారు. గత పదిహేను నెలల కాలంలో 600 మంది అమాయక ప్రజలను బూటకపు ఎన్ కౌంటర్ పేరిట చంపారని ఆరోపించారు. వేదిక కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ ఆదివాసీ అడవి ప్రాంతంలో సైన్యాన్ని దింపడం కోసం, వనరులను రవాణా చేయడం కోసం రోడ్డును నిర్మించి ఇదే అభివృద్ధి అని ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఇది ఆదివాసీలా అభివృద్ధి కి ఎలాంటి ఉపయోగం లేదని కనీసం వారికీ సైకిల్ లు కూడా లేవని అన్నారు. అంతే కాకా భేటీ బచావో భేటీ పడావో అని నినాదం ఇస్తూ అడవిలో ఆడబిడ్డలను చంపుతున్నారని అన్నారు. మావోయిస్టు పార్టీ తో తప్పనిసరిగా చర్చలు జరిపి ఉద్యమకారుల, ఆదివాసుల జీవించే హక్కులను కాపాడాలని, అంతేకాకుండా మావోయిస్టు పార్టీ చర్చలకు సిద్ధమని ప్రకటించినందున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శాంతి చర్చలు జరిపి ఆదివాసుల జీవించే హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. సభలో చేసిన తీర్మానాలు ఆపరేషన్ కగార్ను నిలిపివేయాలి,ఆదివాసీల మరణాహోమాన్ని నిలిపివేయాలి, కాల్పుల విరమణ పాటించి, చర్చలు జరపాలి, ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, పర్యావ రణాన్ని, అటవీ సంపదను కాపాడాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ నాగ భూషణం, పి డి ఎం రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి,సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, వేదిక కో కన్వీనర్ మర్వాడీ సుదర్శన్,వరంగల్ సి ఎల్ సీ కార్యదర్శి సారంగపాణి,బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్, ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకులు ఐతే బాపు, బాలసాని రాజయ్య, గుమ్మడి కొమురయ్య, రామిల్ల బాపు టి.రత్నకుమార్, తాళ్లపల్లి లక్ష్మణ్, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకరి మల్లేష్,గడ్డం లక్ష్మణ్,ఎరుకల రాజన్న, పొన్నం రాజమల్లయ్య,నారా వినోద్, దుర్గం నగేష్, రైతు కూలి, స్వామి సంఘం నాయకులు ఎల్. భీమన్నా, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతక్క,మంచిర్యాల జిల్లా కార్యదర్శి జైపాల్ సింగ్. యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు. తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయానికి విచ్చేసిన కేటీఆర్...

**గజమాలతో స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు...**



**భూపాలపల్లి జూలై 27 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన మాజీ మంత్రివర్యులు,భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావుకి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్,భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మరియు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు.ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, టిబిజికేఎస్ నాయకులు,జాగృతి నాయకులు గండ్ర యువసేన నాయకులు,కేటీఆర్ సేన నాయకులు.ఈ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ కి గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు.



## ఎంబీబీఎస్ చదువు కోసం పుట్ట మధు ఆర్థిక సహాయం

**జ్యోత్స్నకు రూ.2లక్షల చెక్కును అందించిన కేటీఆర్**



**భూపాలపల్లి జులై 27 పల్లె వెలుగు ప్రతినిధి:** కాటారం మండల కేంద్రానికి చెందిన గంట జ్యోత్స్న ఎంబీబీఎస్ కోర్సు పూర్తయ్యే వరకు ఖర్చులు భరిస్తానని మాట ఇచ్చిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తన మాట నిలబెట్టుకున్నారు. రెండు రోజుల క్రితం భీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల్లో బాగంగా గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా ఏడాదికి ఖర్చు అయ్యే రూ.2లక్షల సాయం అందిస్తానని జ్యోత్స్న కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ క్రమంలో ఆదివారం భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం ఇస్సిపేట గ్రామంలోనీ శ్రీ లక్ష్మీ సాయి గార్డెన్ లో గంట జ్యోత్స్నకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా రూ.2లక్షల చెక్కు అందజేశారు. మాట ఇచ్చి తన భవిష్యత్కు బంగారు బాట వేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు జ్యోత్స్న కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ జక్కు శ్రీహర్షిణి- రాకేష్, మండల శాఖ అధ్యక్షులు జోడు శ్రీనివాస్, రామిళ్ళ.కిరణ్, గాలి సదవళి, కొండగోర్ల వెంకట స్వామి, జక్కు.శ్రావణ్, నరివేద్ది.శ్రీనివాస్, వంగల రాజేంద్రాచారి, చీమల వంశీ, గుండ్లపల్లి.అశోక్ ఉప్పు.సంతోష్, శ్రీరాముల, రజినీకాంత్, గాజుల విక్రమ్, ప్రమోద్, జాడి శేఖర్ పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నాగర్ కర్నూల్ జిల్లా పర్యటన






**పల్లె వెలుగు న్యూస్** బిజెపి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఈ రోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్ రామచందర్ రావు గారూ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు బిజెపి తెలంగాణకు చేసిన అభివృద్ధి, స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు బిజెపి తెలంగాణకు చేసిన అభివృద్ధి 12 లక్షల కోట్లు : బిజెపి కేంద్రం తెలంగాణ ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టింది!" మౌలిక సదుపాయాలు: జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, విమానాశ్రయాలు జలప్రాజెక్టులు: కేంద్రం మంజూరు చేసిన నగరాల జల సరఫరా మరియు వ్యవసాయ నీటి ప్రాజెక్టులు ఆర్థిక అభివృద్ధి: %మీవీజు% పథకాలు, నూతన పరిశ్రమల అభివృద్ధి

**స్థానిక సంస్థల ఎన్నికలు:** బిజెపి విజయవంతంగా గెలుస్తుంది!" ప్రతి వార్డు సర్పంచ్, జెడ్పీటీసీ , ఎంపీ టీసి బిజెపి గెలిచేందుకు కార్యకర్తలు కష్టపడాలి" అని రాంచందర్ రావు గారు అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు:

కాంగ్రెస్ పార్టీ ముస్లిములను బీసీ రిజర్వేషన్లలో కలిపి, బీసీలను మోసం చేస్తోంది!" ముస్లిములను బీసీలలో కలిపి, కాంగ్రెస్ పార్టీ బీసీల హక్కులను కుదించడానికి ప్రయత్నిస్తుంది!" "బిజెపి ఎప్పటికీ బీసీల పక్షంలో నిలబడుతుంది, బీసీల హక్కులను కాపాడతాము!" బిజెపి కార్యాచరణ ఎప్పటికీ బీసీల సంక్షేమం కోసం ఉంటుంది. అన్ని వర్గాల ప్రజల కోసం బిజెపి పోరాడుతుంది భవిష్యత్తులో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయాన్ని సాధించి, తెలంగాణ అభివృద్ధిలో ప్రతి గ్రామాన్నీ భాగస్వామ్యం చేస్తామన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు గారు, మాజీ మంత్రి వర్యులు పోతుగంటి రాములు గారు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి గారు, పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ గారు, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు ఏల్లెని సుధాకర్ రావు గారు,బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధూలు దిలీప్ చారి గారు, కట్ట సుధాకర్ రెడ్డి గారు, బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో స్థిరస్థాయి నిలిచిన బీవీ మోహన్ రెడ్డి

**చనిపోయేముందు నా కుమారుని ఎమ్మెల్యేగా గెలిపించండి ప్రజలకి పరిచయం చేసి నా కుమారుడు డాక్టర్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి అని చెప్పి ఈ లోకాన్ని విడిచి వెళ్లిన మాజీ మంత్రివర్యులు బి వి మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు**



**నందవరం పల్లె వెలుగు జులై 27** బడుగు బలహీన వర్గాలకు ఆశ జ్యోతి మాజీ మంత్రివర్యులు బివి మోహన్ రెడ్డి అని ఎమ్మిగనూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవరావు ,, మోహన్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉలింది కొండలో బివి సూట్ వద్ద పూలమాలు వేసి నివాళులు అర్పించారు అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఏపీ తెలంగాణ లో మాజీ మంత్రివర్యులు బివి మోహన్ రెడ్డి ఒక బ్రాండ్ అని ఆయన అన్నారు ఎంతోమంది మంత్రులకు ఎంతోమందికి ఎమ్మెల్యేలకు సీట్లు ఇప్పిచ్చిన ఘనత బి వి మోహన్ రెడ్డికె సాధ్యమై అయినది ఆనాడు పేద ప్రజలకు నందవరం మండలంలో వివిధ గ్రామాల్లో పట్టాలు ఇచ్చిన ఘనత మాజీ మంత్రి వర్యులు బీవీ మోహన్ రెడ్డికి సాధ్యమైంది అలాగే ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్ నందవరం పోలీస్ స్టేషన్ రెవెన్యూ మండల ఆఫీస్ లు తెచ్చిన ఘనత బివి మోహన్ రెడ్డి సాధ్యమైంది ఇంకా ఎన్నో అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, రైస్ మిల్ నారాయణరెడ్డి, గజేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ బాలరాజ్, వివిధ గ్రామాల నుంచి టిడిపి నాయకులు పాల్గొన్నారు



# హెపటైటిస్ గురించి తెలుసుకుందాం

**అంతర్జాతీయ హెపటైటిస్ దినోత్సవం జూలై 28న డాక్టర్. కె. నవీన్ కుమార్**

**కర్నూలు పల్లె వెలుగు** .. అంతర్జాతీయ హెపటైటిస్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై 28న నిర్వహిస్తారు. దీని ముఖ్య ఉద్దేశం వైరల్ హెపటైటిస్ వ్యాధి వల్ల కలిగే ప్రపంచ వ్యాప్తి భారాన్ని మరియు దీని గురించి అవగాహన పెంచడం. ఈ రోజు, వ్యక్తులు, సంస్థలు మరియు ప్రభుత్వాలు కలిసి హెపటైటిస్ ను అరికట్టడంలో ప్రయత్నం చేయాలి. ఈ సంవత్సరం "హెపటైటిస్ మనం విడమర్చి ఆలోచించుదాం" అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. అంటే హెపటైటిస్ గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఈ సంవత్సరం థీమ్ తెలియజేస్తుంది. అసలు హెపటైటిస్ అంటే ఏమిటి? హెపటైటిస్ అనేది కాలేయానికి సంబంధించినది. ఇది సాధారణంగా వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల కలుగుతుంది, కానీ ఇతర కారణాలు కూడా ఉండవచ్చు, ఉదా: వ్యాధులు, మందులు, మత్తు పదార్థాలు, విషాలు మరియు మద్యం తీసుకోవడం వల్ల. వైరల్ హెపటైటిస్ ఐదు ప్రధాన రకాల వైరస్‌ల ద్వారా కలుగుతుంది: %ఞా, దీ, జ, ఱ%, మరియు %జు% రకాలుగా ఉన్నాయి. హెపటైటిస్ ఏఈ వ్యాధి హెపటైటిస్ ఏ వైరస్ ద్వారా వస్తుంది. కలుషిత ఆహారం, నీరు ద్వారా ఈ వ్యాధి సోకుతుంది. మురుగునీటి వ్యవస్థ సక్రమంగా లేని చోట హెపటైటిస్ రోగులు ఎక్కువగా కనిపిస్తారు. మూడు నెలల్లో ఈ వ్యాధి లక్షణాలు క్రమంగా కనుమరుగవుతాయి. కానీ హెపటైటిస్ ఏ వ్యాక్సిన్ వేసుకోవడం ద్వారా ఈ వ్యాధి నుంచి రక్షణ పొందవచ్చు. ఈ వ్యాధి లక్షణాలు ఇన్ఫెక్షన్ సోకిన 14 నుంచి 28 రోజుల తరువాత బయటపడతాయి జ్వరం, ఆకలి తగ్గిపోవడం, డయేరియా, కామెర్లు వంటివి కొన్ని లక్షణాలు.



హెపటైటిస్ 'కలుషిత రక్తం, ఇతరులు వాడిన సూదులు, శరీర ద్రవాలు హెపటైటిస్ బీ ఇన్ఫెక్షన్‌ను కలగచేస్తాయి. తల్లి నుంచి పిల్లలకు సంక్రమించే అవకాశం కూడా ఉంది' డ్రగ్స్ వాడేవారిలో హెపటైటిస్ వ్యాధి సాధారణం. ఈ వ్యాధి బారిన పడినవారు రెండు నెలల్లోపు పూర్తిగా కోలుకుంటారు. కానీ కొంతమంది దీనివల్ల తీవ్ర అనారోగ్యానికి గురవుతారు. దీనిని 'క్రానిక్ హెపటైటిస్'గా పిలుస్తారు. ఇది లివర్ సిరోసిస్‌కు, లివర్ కాన్సర్‌కు కారణమవుతుంది. హెపటైటిస్ బీ హెచ్ఐవీ కంటే 50 నుంచి వందరెట్లు ఎక్కువ అంటువ్యాధి. కామెర్లు, బలహీనత, వాంతులు, పొత్తికడుపునొప్పి ఈ వ్యాధిలో కనిపించే సాధారణ లక్షణాలు 6 ఏళ్ళ లోపు పిల్లలకు ఈ వ్యాధి సోకితే అది మొండిరోగంగా మారే ప్రమాదం ఉంది. హెపటైటీస్ బీకి ఇప్పుడు టీకా లభిస్తోంది. హెపటైటిస్ సీ ప్రధానంగా రక్తం ద్వారా సంక్రమించే వ్యాధి హెపటైటిస్ సీ. కొన్ని సందర్భాలలో లాలాజాలం, వీర్యం, యోని ద్రవాల ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. "కలుషిత రక్తం ద్వారా లేదా, ప్రసవ సమయంలో తల్లి నుంచి బిడ్డకు కూడా హెపటైటిస్ సీ సోకే అవకాశం ఉంది" వైరస్ శరీరంలోకి ప్రవేశించిన 2 నుంచి 6 వారాల తరువాత ఈ వ్యాధి లక్షణాలు బయటపడతాయి. 80 శాతమంది రోగులలో ఎటువంటి లక్షణాలు కనిపించవు. జ్వరం, బలహీనత, కామెర్లు, ఆకలి తగ్గిపోవడం, వాంతులు, పొత్తికడుపు నొప్పి, నల్లటి రంగులో మలం రావడం దీని లక్షణాలు. హెపటైటిస్ డీ, ఈ హెపటైటిస్ బీతో బాధపడే రోగులలో హెపటైటీస్ డీ తిష్ట వేస్తుంది. హెపటైటిస్ డీ వైరస్ సోకాలంటే హెపటైటిస్ బీ అవసరం ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా 5శాతం మంది హెపటైటిస్ బీ రోగులలో హెపటైటిస్ డీ కనిపిస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ ఇంజెక్షన్ల ద్వారా, పచ్చబొట్లు, కలుషిత రక్తం వల్ల వ్యాపిస్తుంది. జ్వరం, బలహీనత, కామెర్లు, ఆకలి తగ్గిపోవడం, వాంతులు, పొత్తి కడుపు నెప్పి, నల్లటి మలం తదితర లక్షణాలు కనిపిస్తాయి. హెపటైటిస్ ఈ అనేది చాలా స్వల్ప ప్రభావాన్ని చూపుతుంది. తక్కువ కాలం మాత్రమే ఉంటుంది. ఎక్కువగా కలుషిత నీటి ద్వారా వ్యాపిస్తుంది. ప్రపంచంలోని అన్ని దేశాలలో ఈ వ్యాధి కనిపిస్తుంది. ముఖ్యంగా తూర్పు, దక్షిణ ఆసియాలో మరీ సాధారణం.

# మున్సిపల్ కార్మికుల కష్టం వెలకట్టలేనిది

**లీకేజీ పనుల్లో ఎన్‌పిహెచ్ సిబ్బంది సేవలు భేష్**
**తాత్కాలిక ఉపశమన వేతనాలను పెంచడం సరికాదు**
**ఇప్పటికైనా ప్రభుత్వం వారిని గుర్తించాలి**
**కెపియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష**

**కర్నూలుపల్లె వెలుగు ...** కర్నూలు నగరానికి సంబంధించి ఇటీవల తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భంలో మున్సిపల్ నాన్ పబ్లిక్ హెల్త్ కార్మికులు పడిన కష్టం వెలకట్టలేనిదని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష అన్నారు. ఆదివారం బిర్లా కాంపౌండ్‌లోని కేపిఎస్ కార్యాలయంలో లీకేజీ పనులను విజయవంతంగా పూర్తి చేయడంలో కీలకపాత్ర పోషించిన కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ.. కేవలం మూడు రోజులు తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఎంతలా ఇబ్బందులు పడ్డామో ప్రజలందరికీ తెలుసునని, అటువంటి కార్మికుల శ్రమను రాత్రింబవళ్లు ఉపయోగించుకుంటూ ప్రభుత్వం నామమాత్రపు వేతనాలు ఇవ్వడం సబబు కాదన్నారు. రెండు నెలల పాటు సమ్మె చేపడితే తాత్కాలిక ఉపశమనం కలిగించేలా నామమాత్రపు వేతనాలను పెంచారని, ఇప్పటికైనా వారిని గుర్తించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మూడు రోజుల పాటు లీకేజీ పనుల్లో పనిచేసిన కార్మికులకు ప్రత్యేక భత్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపిఎండబ్ల్యూయూ జిల్లా అధ్యక్షుడు మనోహర్, సిబ్బంది ఇబ్రహీం, వెంకటేశ్వర్లు, రంగ, తదితరులు పాల్గొన్నారు.



## మేడారంలో గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు విడుదల




**ములుగు జూలై 27 పల్లె వెలుగు ప్రతినిధి**: ములుగు జిల్లా మేడారంలో గెస్ట్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే నాలుగు సూట్ల గెస్ట్ హౌస్కు ఆర్ అండ్ బీ శాఖ అనుమతులు ఇచ్చింది. మంత్రి సీతక్క ప్రయత్నాలు ఫలించాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల కొరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని, ఇప్పటికే వారికి సౌకర్యాలు కల్పించేందుకు నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.

## నేరాల నియంత్రణకు కాలనిలో సిసి కేమేరాల ఏర్పాటు చేసుకోవాలి ఏస్సై సాంబమూర్తి



**భూపాలపల్లి జూలై 27 పల్లె వెలుగు ప్రతినిధి:** ఆదివారం మంజు నగర్ లోని హైటెక్ కాలనిలో కమిటీ అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో కాలనిలో మొదటి సమావేశం ఏర్పాటు చేసుకోని కాలనీ యొక్క ప్రధానమైన సమస్యల పై న చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి భూపాలపల్లి సిఐ నరేష్ ఆదేశాల మేరకు ఎస్సై సాంబమూర్తి హాజరై కాలనీలలో నేరాలు నియంత్రించాలంటే సీసీ కెమెరాలు తప్పకుండా అవసరమని, సీసీ కెమెరాలు ఉంటే నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని, 24 గంటలు సీసీ కెమెరాలు నిఘా నేత్రంగా పనిచేస్తాయని, సీసీ కెమెరాలు ఉంటే నేరం జరిగినప్పుడు నేరస్థుల ను పట్టుకోవడం చాలా సులువు అవుతుందని ,సీసీ కెమెరాలు ఉంటే కాలనీలో చాలావరకు నేరాలు జరగకుండా ఉంటుందని తెలియజేయడం జరిగింది. కాలనీవాసులందరూ ప్రధాన కూడలి వద్ద ,జంక్షన్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై కాలని వాసులను కోరడం జరిగింది. కాలనీ వాసుల అందరి సమక్షంలో కాలని అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి పవన్ కుమార్ సీసీ కెమెరాలు కాలనిలో ఏర్పాటు చేసుకుంటామని ఎస్సై కి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలని వాసులు పసునూటి సుమన్,చల్ల రవిందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి,కోమురయ్య,సురేష్,బోళ్ళతిరుపతి,తూడి బాస్కర్ రెడ్డి, పిన్నింటి శ్రీనివాసరావు, పేతరి మహేష్,భూస రమేష్,రమణారెడ్డి,గిళ్ళ శ్రీనివాస్, సదానందం,ఉదయ్ కుమార్,హరీష్,ఓదేలు, శశి కాంత్,జితేందర్, గోపతి రాజు,దీపక్ లు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో జరిగింది

## మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు

**లేబర్ కోర్టు రద్దు చేసే వరకు నిరంతరం పోరాటం**

**పెంచిన పని గంటల్ని వెంటనే తగ్గించాలి రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్**




**నారాయణఖేడ్ జూలై/27/ పల్లె వెలుగు** ఏఐటియుసి సంగారెడ్డి జిల్లా నాల్గవ మహాసభ సందర్భంగా మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ వలేబర్ కోర్టు రద్దు చేసే వరకు నిరంతరం పోరాటం పెంచిన పని గంటల్ని వెంటనే తగ్గించాలి ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ మాట్లాడుతూ కార్మికులు నిరంతరం పనిచేస్తున్న పని భద్రత ప్రదేశాలలో భద్రత కరువైందన్నారు యజమాన్యం కార్మికుడికి దోపిడీకి పాల్పడుతుందన్నారు యజమాన్యం కార్మికుడికి భద్రత కల్పించాలన్నారు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు అసంఘంకిత కార్మికులకు ఈఎస్ఐపిఎస్ సౌకర్యాలు కల్పించాలన్నారు రాష్ట్రంలో ఉన్న కార్మికులు అందరికీ భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు రాష్ట్రంలో ఉన్న అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజనం గ్రామపంచాయతీ మున్సిపల్ హాస్పిటల్లో పనిచేస్తున్న సిబ్బంది వీరందరి కూడా కనీస వేతనాలు అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాధిన్ ఆనంద్ జిల్లా అధ్యక్షులు సాయిలు ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ఏఐటిసి నాయకులు వెంకట్రాజ్యం రైమన్ ఆనంద్ చిరంజీవి లక్ష్మి శివ శంకర్ శంకరప్ప లింగమయ్య పాల్గొన్నారు

